teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 202 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | మంగళవారం | 19 నవంబర్ 2024 | పేజీలు : 08 | వెల ₹5
Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## ఈ నెల 21న కానిస్టేబుళ్ల పాసింగ్ అవుట్ పరేడ్

9 నెలల శిక్షణ పూర్తి చేసుకున్న 8,047 మంది కానిస్టేబుళ్లు



.. వివరాలు 2లో




## మైనారిటీ వాటాలను విక్రయించే యోచనలో కేంద్ర ప్రభుత్వం

న్యూ ఢిల్లీ, నవంబర్ 19 (తీన్మార్ న్యూస్): భారత మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ నిర్దేశించిన పబ్లిక్ షేర్ హోల్డింగ్ నిబంధనలకు అనుగుణంగా నాలుగు ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో మైనారిటీ వాటాలను విక్రయించాలని కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తోంది. సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, యూకో

మిగతా 2 లో



## కాంగ్రెస్ ప్రభుత్వంలో విజయోత్సవం జోష్

### భవిష్యత్‌లో మరిన్ని చర్యలు తీసుకుంటాం

### వరంగల్‌లో అండర్ డ్రైనేజీ నిర్మాణం రింగ్‌రోడ్ల నిర్మాణం

ప్రజాపాలన విజయోత్సవం సభ ప్రభుత్వ కార్యక్రమమైనా కాంగ్రెస్‌లో మాత్రం ఎనలేని జోష్‌ను నింపింది. వరంగల్ అభివృద్ధికి సమీప భవిష్యత్‌లో మరిన్ని చర్యలు తీసుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి తన ప్రసంగంలో పేర్కొన్నారు.

తెలంగాణ బ్యూరో, నవంబర్ 19 (తీన్మార్ న్యూస్): మామునూరు ఎయిర్ పోర్టు ప్రారంభం, వరంగల్‌లో అండర్ డ్రైనేజీ నిర్మాణం, ఇన్నర్, అవుటర్ రింగ్‌రోడ్ల నిర్మాణం, మాస్టర్ ప్లాన్‌కు ఆమోదంతో పాటు మౌలిక వసతుల మెరుగు, నగరాభివృద్ధికి కావాల్సిన

మిగతా 2 లో






## ఆరోగ్యశ్రీలోకి ఇక నిమ్స్ ఆస్పత్రిలోని అన్ని వైద్యసేవలు

### రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం

పేద, మధ్య తరగతి వర్గాలకు వైద్యసేవల పరంగా మేలు

నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (నిమ్స్) ఆస్పత్రిలో లభించే అన్ని రకాల వైద్యసేవలు, శస్త్ర చికిత్సలను ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకొస్తూ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దీంతో పేద, మధ్య తరగతి వర్గాలకు వైద్యసేవల పరంగా ఎంతో మేలు జరగనుంది.

హైదరాబాద్, నవంబరు 19 (తీన్మార్ న్యూస్): ఆరోగ్యశ్రీ కార్డు ఉంటే చాలు.. రూ. 10 లక్షల వరకూ అన్ని రకాల వైద్య సేవలనూ నిమ్స్‌లో ఉచితంగా పొందే వెసులుబాటు కలగనుంది. నిమ్స్ ఆస్పత్రిలో చాలా రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నప్పటికీ.. వాటిలో కొన్ని మాత్రమే

మిగతా 2 లో



## మహిళా సంఘాలను అడ్డుకున్నందుకు సీఎం క్షమాపణ చెప్పాలి

హైదరాబాద్, నవంబర్ 19 (తీన్మార్ న్యూస్): నిజ నిర్ధారణకు లగచర్ల వెలుతున్న మహిళా సంఘాలను అడ్డుకున్నందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ట్విటర్ వేదికగా డిమాండ్ చేశారు. లగచర్లలో నిర్బంధాన్ని ఎత్తివేసి ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాలని కోరారు. లగచర్లలో అర్ధరాత్రి గిరిజన ఆడబిడ్డలపై దమనకాండే కాదు పట్టపగలు వెళ్లిన

మిగతా 2 లో



## వెరిఫికేషన్ అయ్యి 50 రోజులు గడుస్తున్నా అపాయింట్మెంట్స్ ఇవ్వరేం

డీఎస్సీ-2008 అభ్యర్థులు ఆవేదన వ్యక్తం

ప్రజాభవన్‌కు తరలివచ్చి గోడు వెలిబుచ్చిన అభ్యర్థులు

.. వివరాలు 2లో



## సోలార్ పైలట్ ప్రాజెక్టుగా నర్సాపూర్‌ను ఎంపిక

### తొలి విడతలో 231 ఎకరాల్లో ప్లాంట్ల ఏర్పాటుకు అడుగులు

సోలార్ పైలట్ ప్రాజెక్టుగా నర్సాపూర్‌ను ఎంపిక చేయబోతున్నట్టు సమాచారం. దానితో పాటు మరో రెండు జిల్లాల్లో సైతం భూమిని పరిశీలించినట్టు తెలిసింది. అయితే, ప్రభుత్వం మాత్రం నర్సాపూర్‌లోనే సోలార్ ప్లాంట్ నిర్మించేందుకు మొగ్గుచూపినట్టు విశ్వసనీయ సమాచారం. రాష్ట్రంలోని 9 జిల్లాల్లోని కొన్ని దేవాలయాలకు చెందిన 719.12 ఎకరాలను ప్రాథమికంగా గుర్తించినట్టు తెలిసింది. తొలి విడతలో 231 ఎకరాల్లో ప్లాంట్ల ఏర్పాటుకు సర్కారు అడుగులు వేస్తున్నది. త్వరలో పైలట్ ప్రాజెక్టుకు సంబంధించిన జీవో రిలీజ్ కానున్నట్టు సమాచారం.

తెలంగాణ బ్యూరో, నవంబర్ 19 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా దేవాలయాల భూముల్లో సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందిస్తున్నది. ఆ ప్లాంట్ల నిర్వహణ బాధ్యతలను మహిళా సంఘాలకు అప్పగించబోతున్నది. మహిళా సంఘాలకు సోలార్ ప్లాంట్లు కేటాయించడం ద్వారా గ్రామీణ మహిళలకు ఆర్థిక అభ్యున్నతితో పాటు ఉపాధికి భరోసా లభించనున్నది. అయితే, సోలార్ పవర్ ప్లాంట్‌ను తొలుత

మిగతా 2 లో

## కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేసింది

### విజయోత్సవాలను కాకుండా అపజయోత్సవాలు నిర్వహించాలి

మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సెటైర్లు



హైదరాబాద్, నవంబర్ 19 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలను విజయవంతంగా మోసం చేసిందని విజయోత్సవాలను కాకుండా అపజయోత్సవాలు నిర్వహించాలంటూ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సెటైర్లు వేశారు. రేవంత్ రెడ్డి వరంగల్ వేదికగా అన్ని వర్గాల ప్రజలకు క్షమాపణ చెప్పాలని వరంగల్ డిక్లరేషన్, మహిళలకు ఇచ్చిన హామీలు ఇప్పటికైనా అమలు చేయాలని డిమాండ్ చేశారు. పది నెలల్లో రాష్ట్రాన్ని పదేళ్ల వెనక్కి తీసుకువెళ్లారని ఎవరనుకున్నరు ఇట్లవునని ఎవరనుకున్నరు ఇట్లవునని' ప్రజాకవి కాళోజీ నినదించినట్లు కాంగ్రెస్ చేతిలో ప్రజలు

మిగతా 2 లో





## కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్ విరుద్ధం

కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ చెల్లదు

తెలంగాణ హైకోర్టు స్పష్టం

హైదరాబాద్, నవంబర్ 19 (తీన్మార్ న్యూస్): కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులరైజేషన్ రాజ్యాంగ విరుద్ధం అని తెలంగాణ హైకోర్టు స్పష్టం చేసింది. ఈ మేరకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 16 (GO 16)ను కొట్టి వేస్తూ రాష్ట్ర హైకోర్టు తీర్పు ఇచ్చింది. కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ చెల్లదని తేల్చి

మిగతా 2 లో



2లో..

## లక్నవరం సరస్సు మధ్యలో గల మూడవ దీవి ఏర్పాటు

పర్యాటకులను ఆకర్షించే విధంగా ఏర్పాట్లు

రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

## జనవరిలో కాంగ్రెస్ నేతలకు పార్టీ పదవులు లభిస్తాయ్

టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ ప్రకటన



హైదరాబాద్, నవంబర్ 19 (తీన్మార్ న్యూస్): జనవరిలో కొంతమంది కాంగ్రెస్ నేతలకు పార్టీ పదవులు లభిస్తాయని టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ ప్రకటించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలంటే కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని

మిగతా 2 లో



## విజయోత్సవ సభలో భోజనం ప్యాకెట్ల వైరల్ వీడియో

ప్రభుత్వంపై ఏనుగుల రాకేష్ రెడ్డి పలు విమర్శలు

హైదరాబాద్, నవంబర్ 19 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో

మిగతా 2 లో

# కాంగ్రెస్ ప్రభుత్వంలో "విజయోత్సవం" జోష్

మొదటి పేజీ తరువాయి

అన్నీ చర్యలు తీసుకుంటామని.. రాష్ట్రానికి రెండో రాజధానిగా తీర్చిదిద్దుతామని అసెంబ్లీ ఎన్నికల్లో సమయంలో రేవంత్ రెడ్డి వాగ్దనాలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా ఏం చేయడం లేదనే విమర్శలతో ఒకరకంగా ఎమ్మెల్యేలయితే క్యాడర్ వద్ద చెప్పు జిల్లా ఇన్చార్జిమంత్రి పొంగులేటి, జిల్లా మంత్రులు కొండా సురేఖ, సీతక్కలు, స్థానిక వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, ఎంపీ కడియం కావ్య, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిల వినతులను మంత్రివర్గం, సీఎం చాలా సీరియస్‌గా తీసుకుంటూ అభివృద్ధికి వ్యూహ రచన చేసినట్లుగా స్పష్టమవుతోంది. మాటలు చెప్పకుండానే.. నిధుల మంజూరు చేస్తూ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలతో అంకురార్పణ చేస్తుండటంపై ఓరుగల్లు ప్రజానీకం నుంచి హర్షం వ్యక్తమవుతోంది.వరంగల్ అభివృద్ధికి కీ పాయింట్స్‌గా మారిన ఎయిర్ పోర్ట్, ఔటర్ రింగ్ రోడ్డు, ఇన్నర్ రింగ్ రోడ్డు , లింకు రోడ్లు, ప్రధాన రహదార్లు, ఓరుగల్లు ప్రజల కలల అండర్ డ్రైనేజీ వంటి కీలకాంశాలపై ప్రభుత్వం నిధులు కేటాయించడంపై ప్రజలు అభినందిస్తున్నారు. ఈ పరిణామం ఒక్కసారిగా కాంగ్రెస్ పార్టీ వర్గాలకు బూస్ట్‌గా మారింది. అధికారంలోకి వచ్చి ఏం చేయలేకపోతున్నామనే అసంతృప్తి నుంచి.. ఇది కదా అసలైన అభివృద్ధి అంటే చర్చ పెడుతున్నారు. ఈ సభకు ముందు మూడు రోజుల నుంచి వరుసగా వరంగల్‌పై నిధుల వరద పారింది. ఏకంగా రూ. 5వేల కోట్ల



పనులకు నిధులను శాక్షన్ చేసింది. వరంగల్ అభివృద్ధి విషయంలో ఇన్ని వేల కోట్ల నిధులు ఒకేసారి దక్కడం ఎప్పుడు జరగలేదు. దీంతో ఇప్పుడు కాంగ్రెస్‌వాదులు తమ ప్రభుత్వం చేసిన దానికి ఉబ్బితబ్బిబవుతున్నారు. అప్పుడే అయిపోలేదు.. ఇంకా చాలా ఉంది..ఇది ఆరంభమే అంటూ సీఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు పొంగులేటి, భట్టి విక్రమార్క్ వరంగల్‌కు వరాల జల్లుపై మరిన్ని ఆశలు పెంచారు. రెండో రాజధానిగా చేసి తీరుతామని, అంత వరకు నిద్రపోమని సీఎం వాగ్దానించడం గమనార్హం. ఇప్పటికే గత ఎన్నికల సమయంలో చేసిన వాగ్దనాలను నెరవేర్చిన నేపథ్యంలో కొత్త అంశాల అభివృద్ధిపై ఆశలు రేకెత్తుతున్నాయి. అభివృద్ధి అంశాలకు ఎన్ని నిధులైన కేటాయిస్తామని సీఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రసంగంతో కాంగ్రెస్ నేతల్లో, ప్రజాప్రతినిధుల్లో కాన్ఫిడెన్స్ పెరిగినట్లయింది. ప్రజా పాలన విజయోత్సవంలో భాగంగా హన్మకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వేదికగా నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సభ గ్రాండ్ సక్సయింది. మాస్టర్ ప్లాన్‌కు ఆమోదం తెలపడం, ఎయిర్ పోర్టు భూ సేకరణకు రూ. 205 కోట్లు మంజూరు చేయడం, మున్సిపల్ పరిపాలన భవనం శంఖుస్థాపనకు - 32.50 కోట్లు, అండర్ డ్రైనేజీ వ్యవస్థ శంఖుస్థాపన - 4170 కోట్లు, పాలిటెక్నిక్ కళాశాల శంఖుస్థాపన - 28 కోట్లు, ఇంటర్నల్ రింగ్ రోడ్ శంకుస్థాపన - 80 కోట్లు, వరంగల్ తూర్పు అభివృద్ధి పనుల శంకుస్థాపన - 3 కోట్లు, ఫ్లడ్ డ్రైనేజీ సిస్టం శంఖుస్థాపన - 160.3 కోట్లు, రహదారుల అభివృద్ధి - 49.50 కోట్లు, పరకాల నుండి ఎర్రగట్టు గుట్ట రోడ్డు 4 లైన్ల విస్తరణ - 6.50 కోట్లు కేటాయించడం..మొత్తంగా ఓరుగల్లులో అభివృద్ధికి ముఖ్యమంత్రి రూ. 5వేల కోట్ల నిధులను మంజూరు చేయడంతో సభలో నేతలు, జనాల మధ్య ఇదే డిస్కషన్ నడిచింది. పొలిటికల్, అధికార యంత్రాంగం కలగలిపినట్లుగా సాగిన ఈ విజయోత్సవ సభలో పాల్గొనేందుకు పెద్ద ఎత్తున మహిళలు తరలివచ్చారు.ఈ సభకు పెద్ద సంఖ్యలో మహిళలను సభకు తరలించేందుకు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఏర్పాట్లు చేసినా.. వాహనాలు ఎక్కడికక్కడే ట్రాఫిక్‌లో చిక్కుకుపోయాయి. వడ్డేపల్లి, కాజీపేట రూట్లలో చాలా చోట్ల వాహనాలు నిలిచిపోయాయి. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతున్న సమయంలో రేవంత్ పేరు మార్మోగింది.

## విజయోత్సవ సభలో భోజనం ప్యాకెట్ల" వైరల్ వీడియో

మొదటి పేజీ తరువాయి

వరంగల్‌లో విజయోత్సవ సభ ఏర్పాటు చేశారు. ఈ సభకు భారీ ఎత్తున ప్రజలు తరలివచ్చారు. ఈ కార్యక్రమానికి వచ్చిన వారి కోసం ఏర్పాటు చేసిన భోజనం ప్యాకెట్ల కోసం ప్రజలు ఎగబడ్డారు. దీంతో కొందరు వ్యక్తులు డీసీఎం వాహనం పైకి ఎక్కి భోజనం ప్యాకెట్లను ప్రజల మధ్యకు విసిరారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. ఈ వీడియోను వరంగల్ బీఆర్ఎస్ నేత ఏనుగుల రాకేష్ రెడ్డి ట్విట్టర్ లో పోస్ట్ చేస్తూ ప్రభుత్వంపై పలు విమర్శలు చేశారు. ఈ సందర్భంగా ఆయన రేవంత్ రెడ్డి ఆర్భాటంగా ఓరుగల్లులో మీరు పెట్టిన మహిళా శక్తి విజయోత్సవం ఇదేనా అని ఎద్దేవా చేశారు. అంతేగాక పేద మహిళలపై మీకు, మీ ప్రభుత్వానికి ఉన్న గౌరవం ఇదేనా? అని ప్రశ్నించారు. ఇక హామీలు అమలు పక్కన పెట్టండి. కానీ, ఆత్మగౌరవం అయినా ఇవ్వండి రాకేష్ రెడ్డి ఎక్స్ లో రాసుకొచ్చారు.

## జనవరిలో కాంగ్రెస్ నేతలకు పార్టీ పదవులు లభిస్తాయ్

మొదటి పేజీ తరువాయి


సూచించారు. వచ్చే లోకల్ బాడీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని చెప్పారు. రాష్ట్రంలో ఇప్పటికే 37 కార్పొరేషన్లకు చైర్మన్లను ప్రకటించామని, మరో 30 కార్పొరేషన్లకు త్వరలో చైర్మన్లను ప్రకటించనున్నామని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతుందని అంటున్న బీఆర్ఎస్, బీజేపీ ఎమ్మెల్యేలే తమ పార్టీలోకి వస్తున్నారని చెప్పారు. కార్యకర్తలే తమ బలమని, వారు ఉన్నంత కాలం కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని తెలిపారు. పార్టీలో జగ్గారెడ్డికి ప్రత్యేక మార్క్ క్రియేట్ చేశారని, ప్రతి నాయకులు ఆయనలా ఉండాలని సూచించారు.

## లక్నవరం సరస్సు మధ్యలో గల మూడవ దీవి ఏర్పాటు

ములుగు, నవంబర్ 19 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం బుస్సాపూర్ గ్రామంలోని ప్రసిద్ధ పర్యాటక ప్రదేశం అయినా లక్నవరం జలాశయంలోని మూడవ దీవిని తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు బుధవారం ప్రారంభించనున్నారు. లక్నవరం సరస్సు అందాలను చూడటానికి వచ్చే పర్యాటకులకు బస కల్పించే విధంగా లక్నవరం సరస్సు మధ్యలో గల మూడవ దీవిని ఏర్పాటు చేసి, పిల్లలు ఆడుకోవడానికి ఆట వస్తువులతో పాటు, పెద్దలు సరదాగా గడిపేందుకు అనేక రకాల ఆక్టివిటీస్ ఏర్పాటు చేసి పర్యాటకులను ఆకర్షించే విధంగా తీర్చిదిద్దారు. ఈరోజు మంత్రి చేతుల మీదుగా ప్రారంభం కానున్న లక్నవరం మూడో దీవి లక్నవరం అందాలను మరింత పెంచుతుందని అధికారులు భావిస్తున్నారు.

## ఈ నెల 21న కానిస్టేబుళ్ల పాసింగ్ అవుట్ పరేడ్

హైదరాబాద్, నవంబర్ 19 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్‌లోని రాష్ట్ర పోలీసు అకాడమీలో శిక్షణ పొందిన సివిల్, ఏఆర్, ఎస్ఏఆర్ సీపీఎల్, ఐటీఅండ్‌సీ, పీటీవో పోస్టుల కానిస్టేబుళ్లకు 21న పాసింగ్ అవుట్ పరేడ్ నిర్వహించనున్నట్టు రాష్ట్ర పోలీసు అకాడమీ డైరెక్టర్, డీజీ అభిలాష బిష్త్ వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా 9 నెలల పాటు 8,047 మంది కానిస్టేబుళ్లు విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకున్నట్లు తెలిపారు. వారిలో 2,338 మంది మహిళా కానిస్టేబుళ్లు ఉండగా.. 5,709 మంది పురుషులు ఉన్నారని తెలిపారు. ఈసారి తల్లులైన మహిళా ట్రైనీల కోసం ప్రత్యేకంగా కేర్ టేకర్‌ను నియమించినట్లు వెల్లడించారు. శిక్షణ పొందిన కానిస్టేబుళ్లలో డిగ్రీ పూర్తి చేసినవారు 5,470, పీజీ చేసినవారు 1,361, టెక్నికల్ బ్యాగ్రౌండ్ ఉన్నవారు 1,755, నాన్ టెక్నికల్ విభాగం నుంచి 5,505, ఎల్ఎల్‌బీ చేసిన వారు 15 మంది ఉన్నట్లు వివరించారు.



## ఆరోగ్యశ్రీలోకి ఇక నిమ్స్ ఆస్పత్రిలోని అన్ని వైద్యసేవలు




మొదటి పేజీ తరువాయి

ఆరోగ్యశ్రీ పరిధిలోకి వస్తున్నాయి. ఆ పరిధిలో లేని చికిత్స/సర్జరీ చేయించుకోవాలంటే ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి 'లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్‌వోసీ)' తెచ్చుకోవాల్సి వచ్చేది. అంటే.. చికిత్సకు అయ్యే ఖర్చు ఎంతో పేర్కొంటూ రోగి పేరిట వైద్యులు ఒక లేఖ ఇస్తారు. ఆ లేఖ ఆధారంగా.. తమకు అయ్యే వైద్య ఖర్చులను భరించాలని కోరుతూ రోగులూ సీఎంవో లేదా మంత్రి, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీ ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. రోగికి తెల్ల రేషన్ కార్డు ఉంటే దాని ప్రకారం.. లేదా, వారి వార్షికాదాయాన్ని పరిగణలోకి తీసుకుని, వైద్యులిచ్చిన శస్త్రచికిత్స వ్యయ అంచనాను బేరీజు వేసి మొత్తం ఖర్చును లేదా కొంచెం తక్కువగా అయ్యే మొత్తాన్ని ప్రభుత్వమే భరిస్తుందని, సదరు రోగికి తక్షణమే వైద్య చికిత్సను అందించాలని ఆదేశిస్తూ ఇచ్చే లేఖనే 'ఎల్‌వోసీ'గా వ్యవహరిస్తారు. నిమ్స్‌లో ప్రస్తుతం కొన్ని చికిత్సలను ఇలా ఎల్వోసీ ఆధారంగా చేస్తున్నారు. తర్వాత ఆ మొత్తం వ్యయాన్ని ప్రభుత్వం నిమ్స్‌కు జమ చేస్తోంది.

### 11 వేల సార్లు..

ఎల్‌వోసీ తెచ్చుకునే విషయంలో రోగులు అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొన్నిసార్లు వెంటనే వస్తే...మరికొన్నిసార్లు సరైన పత్రాలు లేని కారణంగా బాగా ఆలస్యం అవుతోంది. అంతేకాక కొన్ని ఆపరేషన్లను ఆరోగ్యశ్రీలో చేయడమే కాకుండా వాటికే ఎల్‌వోసీలు కూడా పెట్టినట్లు ఆరోగ్యశ్రీ ఉన్నతాధికారులు గుర్తించారు. నిమ్స్ ఆస్పత్రిలో అలా ఏకంగా 11 వేల సార్లు ఎల్‌వోసీ దుర్వినియోగం అయినట్లు అధికారులు చెబుతున్నారు. దీంతో అసలు నిమ్స్‌లో చేసే చికిత్సలకు ఎల్‌వోసీ ఎందుకన్న భావనకు ఆరోగ్యశ్రీ ఉన్నతాధికారులు వచ్చారు. ఇటీవల వైద్య మంత్రి దామోదర రాజనర్సింహ ఆరోగ్యశ్రీపై సమీక్ష నిర్వహించినప్పుడు ఆయన దృష్టికి ఈ విషయం తీసుకొచ్చి.. నిమ్స్‌లో చేసే అన్ని సర్జరీలు, వైద్య సేవలనూ ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకువస్తూ నిర్ణయం తీసుకున్నారు. దీనికి సంబంధించి అధికారికంగా ఇంకా జీవో విడుదల కావాల్సి ఉంది. తొలుత నిమ్స్‌తో మొదలుపెట్టి.. ఆ తర్వాత అన్ని సర్కారీ దవాఖానాల్లో దీన్ని అమలు చేసే అవకాశం ఉంది.

## సోలార్ పైలట్ ప్రాజెక్టుగా నర్సాపూర్‌ను ఎంపిక




మొదటి పేజీ తరువాయి

ఎక్కడ ఏర్పాటు చేయాలనే దానిపై ప్రభుత్వం కసరత్తు చేస్తున్నది. దేవాదాయశాఖ అధికారులతో పాటు పంచాయతీరాజ్ శాఖ అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ సలహాలు, సూచనలు సేకరిస్తున్నది. మెదక్ నియోజకవర్గంలోని నర్సాపూర్ లక్ష్మీ నారాయణస్వామి టెంపుల్‌కు 127.37 ఎకరాల భూమి ఉంది. ఈ భూమికి 2 కి.మీ. పరిధిలో విద్యుత్ సబ్ స్టేషన్ ఉంది. ఈ ల్యాండ్‌లో 100 ఎకరాల్లో ప్రభుత్వం సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్టు సమాచారం. నర్సాపూర్ పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక దాదాపు ఖరారైనట్టు విశ్వసనీయ సమాచారం.

**భుజలాపురం, రంగన్నదర్వాజలో ల్యాండ్స్ పరిశీలించిన ఆఫీసర్లు**

తొలి ప్రాజెక్టు సక్సెస్ అయితే సోలార్ పవర్ ప్లాంట్ ప్రాజెక్టును విస్తరించాలని ప్రభుత్వం భావిస్తున్నది. అందుకే అన్ని వివరాలు సేకరించిన తర్వాతే నర్సాపూర్ విషయమై తుది నిర్ణయానికి సర్కారు వచ్చినట్టు తెలిసింది. అదే విధంగా యాదాద్రి భువనగిరి జిల్లాలోని మోత్కూర్ మండలం భుజలాపురంలో గల లక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి 20.33 ఎకరాల భూమి ఉండగా, అందులో 15.33 ఎకరాల ల్యాండ్‌లో, ఉమ్మడి వరంగల్ జిల్లాలోని హన్మకొండ మండలంలోని రంగన్న దర్వాజలో గల సీతారామచంద్రస్వామి ఆలయానికి 24.17 ఎకరాలు ఉండగా, 21.34 ఎకరాల్లో సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు గుర్తించారు. ఒక వేళ నర్సాపూర్ ఎంపిక కాకపోతే ఈ రెండు ప్రాంతాల్లోని ఒక ప్రాంతాన్ని ఎంపిక చేయనున్నట్టు సమాచారం. అందుకోసం ఆఫీసర్లు సైతం ఈ ల్యాండ్స్‌ను పరిశీలించినట్టు తెలిసింది. పైలట్ ప్రాజెక్టు కోసం ముమ్మర కసరత్తు మొదలుకావడంతో త్వరలోనే అధికారికంగా సర్కారు ఉత్తర్వులు జారీ చేయనున్నట్టు సమాచారం.

**టెంపుల్ ల్యాండ్స్‌పై సర్కారుకు ఆఫీసర్ల రిపోర్టు!**

రాష్ట్రంలో సోలార్ పవర్ ప్లాంట్ల నిర్మాణానికి ప్రభుత్వం కసరత్తు చేస్తున్నది. అందుకోసం దేవాదాయశాఖ అధికారులు హైదరాబాద్, మెదక్, నల్లగొండ, మహబూబ్‌నగర్, ఖమ్మం, కరీంనగర్, వరంగల్, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల్లోని ఆలయ భూములను గుర్తించారు. హైదరాబాద్(సికింద్రాబాద్)లో 32.26 ఎకరాలు, మెదక్ జిల్లాలో 109.06 ఎకరాలు, నల్లగొండ (యాదాద్రి భువనగిరి)లో 26.33 ఎకరాలు, మహబూబ్‌నగర్ జిల్లాలో 356.34 ఎకరాలు, ఖమ్మం జిల్లాలో 33.17 ఎకరాలు, కరీంనగర్‌లో 21.31 ఎకరాలు, వరంగల్‌లో 26.34 ఎకరాలు, ఆదిలాబాద్‌లో 96.36 ఎకరాలు, నిజామాబాద్‌లో 14.35 ఎకరాలను ఆఫీసర్లు ఐడెంటిఫై చేశారు. ఇందులో సబ్ స్టేషన్లు 2 కి.మీ. దూరంలో ఉన్న టెంపుల్ ల్యాండ్ 292.24 ఎకరాలు, 3 కి.మీ. పరిధిలో 399.36 ఎకరాలు, 4 కి.మీ. దూరంలో 11 ఎకరాలు, 5 కి.మీ. దూరంలో 15.32 ఎకరాలు ఉన్నట్టు ఆఫీసర్లు సర్కారుకు నివేదిక ఇచ్చినట్టు సమాచారం.

**ఫస్ట్ ఫేజ్‌లో 5 జిల్లాల్లో ప్లాంట్లు**

తొలి విడతలో రాష్ట్రంలోని 5 జిల్లాల్లో(సిద్దిపేట, మెదక్, నిర్మల్, నిజామాబాద్, నల్లగొండ) 284.09 ఎకరాలు ఆలయ భూములు ఉండగా, 231.05 ఎకరాల్లో ప్లాంట్ల ఏర్పాటుకు సర్కారు ప్రణాళికలు రూపొందించింది. విద్యుత్ సబ్ స్టేషన్లకు 2 కి.మీ. సమీపంలో ఉన్న ప్రభుత్వ భూములనే తొలి విడతగా ఎంపిక చేశారు. ఈ భూముల్లోనే దశలవారీగా సోలార్ పవర్ ప్లాంట్లు ఏర్పాటు చేయబోతున్నట్టు ఆఫీసర్లు తెలిపారు. ఇంధన శాఖ పర్మిషన్ వచ్చాకే ప్లాంట్ ఇన్‌స్టాలేషన్

ఆలయ భూములను స్వశక్తి మహిళా సంఘాలకు లీజుకు ఇచ్చి సోలార్ పవర్ ప్లాంట్ నిర్మాణం చేపట్టేలా ప్రోత్సహించాలని సర్కారు అనుకుంటోంది. దీంతో మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయాలని, మరోవైపు ఆలయాలకు సైతం ఇన్‌కమ్ సమకూరుతుందని ఆఫీసర్లు పేర్కొంటున్నారు. ఒక్క మెగా వాట్ ప్లాంట్‌కు రూ.3 కోట్ల వరకు వ్యయం అవుతుందని ప్రాథమికంగా అంచనా వేశారు. ఇందులో మహిళా సంఘాలు 10 % కాంట్రిబ్యూట్ చేస్తే.. 90 % బ్యాంకు ద్వారా లోన్లు మంజూరు చేయనున్నారు. ఇంధన శాఖ నుంచి అనుమతులు రావడమే తరవాయి వారం రోజుల్లో సోలార్ విద్యుత్ ప్లాంట్ ఇన్‌స్టాలేషన్ ప్రక్రియ పూర్తి చేయనున్నారు. ఒక్క మెగా వాట్ విద్యుత్ ఉత్పత్తిపై ఏడాదికి రూ.30 లక్షల ఆదాయం వస్తుందని అంచనా. సోలార్ ప్లాంట్లకు ఇంధన శాఖ నుంచి పర్మిషన్ వచ్చిన వెంటనే మహిళా సంఘాలకు భూములకు లీజ్ ఇవ్వడంతో పాటు రుణాలు మంజూరు చేసేలా ప్రణాళికలు రూపొందించారు. ఇప్పటి వరకు బ్యాంకులు మహిళా సంఘాలకు రూ.5 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నాయి. ఒక్క మెగావాట్ సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు రూ.3 కోట్లు వ్యయం అవుతుండటంతో రూ.5 లక్షల గరిష్ట పరిమితి మించుతుండటంతో వడ్డీ లేని రుణాలను మంజూరు చేయాలని మంత్రి సీతక్క విజ్ఞప్తి చేస్తున్నారు. సాంకేతికంగా సాధ్యం కాని పక్షంలో వడ్డీలో రాయితీ కల్పించాలని, అతి తక్కువ వడ్డీతో రుణాలు ఇప్పించాలని కోరుతున్నారు. సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసేందుకు నిర్ణయించిన భూముల్లో ఎకరాకు ఎంత లీజు ఇవ్వాలనే దానిపై ఇంకా క్లారిటీ రాలేదని సమాచారం. అందుకోసం కూడా ప్రభుత్వం కసరత్తు చేస్తున్నది. తక్కువ లీజుకు ఇచ్చి మహిళా సంఘాలను ప్రోత్సహించాలని ఇప్పటికే సర్కారు నిర్ణయించడంతో లీజు అమౌంట్‌పై త్వరలో స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## వెరిఫికేషన్ అయ్యి 50 రోజులు గడుస్తున్నా అపాయింట్మెంట్స్ ఇవ్వరేం



హైదరాబాద్, నవంబర్ 19 (తీన్మార్ న్యూస్): తమకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తయ్యి 50 రోజులు గడుస్తున్నా ప్రభుత్వం అపాయింట్మెంట్ ఆర్డర్లు ఇవ్వడం లేదని డీఎస్సీ-2008 అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేశారు. వివిధ జిల్లాలకు చెందిన 200 మందికిపైగా అభ్యర్థులు మంగళవారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌కు తరలివచ్చి తమ గోడు వెలిబుచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం తమకు ఉద్యోగాలు ఇచ్చేందుకు నిర్ణయించి, ఇటీవల సర్టిఫికెట్ వెరిఫికేషన్ కూడా పూర్తి చేసిందని గుర్తు చేశారు. ఇందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, క్యాబినెట్ మంత్రులు, విద్యాశాఖ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తయి 50 రోజులు గడుస్తున్నా అపాయింట్మెంట్ ఆర్డర్లు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ వేదనను అర్థం చేసుకొని, కౌన్సెలింగ్ షెడ్యూల్ ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ చిన్నారెడ్డి వారితో మాట్లాడారు. వెంటనే విద్యాశాఖ కమిషనర్ నర్సింహారెడ్డి, ఇతర అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. రెండు మూడు రోజుల్లో సమస్య పరిష్కారం అయ్యేలా చూస్తానని అభ్యర్థులకు ఆయన హామీ ఇచ్చారు. కాగా మంగళవారం ప్రజావాణికి 614 దరఖాస్తులు అందాయి. ప్రపంచ పిల్లల దినోత్సవాన్ని పురసరించుకొని నేడు 11 గంటలకు పిల్లల కోసం ప్రజావాణి నిర్వహించనున్నట్టు తెలిపారు.

## మైనారిటీ వాటాలను విక్రయించే యోచనలో కేంద్ర ప్రభుత్వం

మొదటి పేజీ తరువాయి

బ్యాంక్, పంజాబ్ అండ్ సింధ్ బ్యాంక్‌లలో వాటాను తగ్గించుకునేందుకు ఆర్థిక మంత్రిత్వ శాఖ నిర్ణయించింది. మరికొద్ది నెలల్లో కేంద్ర కేబినెట్ ఆమోదం పొందే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు తెలిపాయి. అధికారిక గణాంకాల ప్రకారం ప్రస్తుతం ప్రభుత్వానికి సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో 93 శాతం, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్‌లో 96.4 శాతం, యూకో బ్యాంక్‌లో 95.4 శాతం, పంజాబ్ అండ్ సింధ్ బ్యాంక్‌లో 98.3 శాతం వాటా ఉంది. ఓపెన్ మార్కెట్‌లో ఆఫర్ ఫర్ సేల్ ద్వారా వాటాను విక్రయించే అంశాన్ని పరిశీలిస్తున్నట్టు సమాచారం. సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ) నిబంధనల ప్రకారం లిస్టెడ్ కంపెనీలు 25 శాతం పబ్లిక్ షేర్‌హోల్డింగ్‌ను నిర్వహించాల్సి ఉంటుంది. అయితే 2026, ఆగస్టు వరకు ఈ నిబంధనలను పాటించకుండా ప్రభుత్వ యాజమాన్యంలోని సంస్థలను మినహాయింపు ఉంది. దీనికి సంబంధించ్ అధికారికంగా వివరాలు బహిర్గతం కాలేదు.

## మహిళా సంఘాలను అడ్డుకున్నందుకు సీఎం క్షమాపణ చెప్పాలి

మొదటి పేజీ తరువాయి

మహిళా సంఘాల నేతలపైనా దౌర్జన్యమా? అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. నిజనిర్ధారణకు వెళ్లిన వారిని కాంగ్రెస్ ఎందుకు అడ్డుకుంటోందని, వాస్తవాలను తొక్కిపెట్టాలని ఈ సర్కారు ఎందుకు ప్రయత్నిస్తోందని నిలదీశారు. సీఎం సొంత ఇలాకాలో ఇంతటి నిర్బంధం ఏమిటి? కొడంగల్ ఏమైనా పాకిస్తాన్ సరిహద్దుల్లో ఉందా? లేక లగచర్ల చైనా బార్డర్లో ఉన్న కల్లోలిత ప్రాంతమా అని మండిపడ్డారు. పదేళ్లలో ఎన్నడూ లేని విధంగా ఇంటర్ నెట్ సేవలు నిలిపివేశారని, కొడంగల్ కు వెళ్లే అన్ని దారుల్లో పోలీసుల పహారా ఏర్పాటు చేశారన్నారు. మీరెంత దాచే ప్రయత్నం చేసినా నిజం దాగదని, ఇప్పటికే లగచర్లలో కాంగ్రెస్ సర్కారు కిరాతకం ఢిల్లీకి చేరిందని, దేశ రాజధానిలో మీ అరాచక పర్వంపైనే తీవ్ర చర్చ జరుగుతోందని కీలక వ్యాఖ్యలు చేశారు. ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీలను అడ్డుకోవడం అంటేనే కాంగ్రెస్ సర్కారు తప్పుచేసినట్టు ఒప్పుకున్నట్టే లెక్కేనని చురకలంటించారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేసింది

మొదటి పేజీ తరువాయి

దగాపడ్డారన్నారు. రైతులు దారుణంగా మోసపోయారని రోరపించారు. ఆ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకు, అపజయాలను కప్పిపుచ్చుకునేందుకు వరంగల్ వేదికగా విజయోత్సవాలు జరుపుకోవడం సిగ్గుచేటన్నారు. ఏం సాధించారని సంబరాలు జరుపుకుంటున్నారు రేవంత్ రెడ్డి? అంటూ హరీష్‌రావు ప్రశ్నించారు. ఇదే వరంగల్ వేదికగా ఇచ్చిన రైతు డిక్లరేషన్ కు ఏడాది అయినా అతీగతీ లేదని విమర్శించారు. డిక్లరేషన్‌లో చెప్పిన మొట్టమొదటి హామీ రూ.2లక్షల రుణమాఫీ ఇంకా పూర్తి చేయలేదన్నారు. రైతులు, కౌలు రైతులకు ఇస్తామన్న రూ.15వేల భరోసా దిక్కులేదని ఉపాధిహామీ రైతు కూలీలకు ఏడాదికి ఇస్తామన్న 12వేలు ఇవ్వనేలేదన్నారు. పది రకాల పంటలకు ఇస్తామన్న బోనస్ బోగస్ చేశారని విమర్శించారు. ఆనాడు కాంగ్రెస్ ఇచ్చిన తొమ్మిది హామీల్లో ఏ ఒక్కటి అమలు చేయలేదన్నారు. ఇందుకేనా మీ వరంగల్ విజయోత్సవ సభ రేవంత్ రెడ్డి? అంటూ నిలదీశారు. కాంగ్రెస్ పది నెలల పాలనలో రాష్ట్రాభివృద్ధి పదేండ్ల వెనక్కి వెళ్లిందని కేసీఆర్ పాలనలో అద్భుతంగా పురోగమించిన తెలంగాణ, నేడు తిరోగమనం బాట పట్టిందని విమర్శలు గుప్పించారు.

## కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్ విరుద్ధం

మొదటి పేజీ తరువాయి

చెప్పింది. ప్రభుత్వంలోని వివిధ విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించేందుకు కేసీఆర్ ప్రభుత్వం జీవో 16 తీసుకువచ్చింది. ఈ జీవో ద్వారా దాదాపు 8 వేల మంది కాంట్రాక్టు ఉద్యోగులను ప్రభుత్వం రెగ్యులరైజ్ చేసింది. విద్య, వైద్య శాఖల్లోనే ఎక్కువ మంది కాంట్రాక్టు ఉద్యోగులను ప్రభుత్వం రెగ్యులరైజ్ చేసింది. ప్రభుత్వం తెచ్చిన జీవో 16 తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగుల పాలిట శాపంగా మారిందని కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసి తమకు అన్యాయం చేయొద్దని ప్రభుత్వ నిర్ణయాన్ని తెలంగాణ నిరుద్యోగ జేఏసీ వ్యతిరేకించింది. ఇది పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమైన చర్య అని ఆరోపిస్తూ ఈ జీవోను సవాల్ చేస్తూ హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై తాజాగా తీర్పు వెల్లడించిన హైకోర్టు జీవో 16 రాజ్యాంగ విరుద్ధం అని స్పష్టం చేసింది.

**ఆందోళనలో ఉద్యోగులు:**

హైకోర్టు తాజా నిర్ణయంతో రెగ్యులరైజ్ అయిన కాంట్రాక్టు ఉద్యోగుల్లో ఆందోళన వ్యక్తం అవుతున్నది. క్రమబద్ధీకరణ అయి ఆనందంగా ఉన్న తమ నియామకాలు చెల్లవని హైకోర్టు చెప్పడంతో వారి భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారింది.

తీన్మార్
తెలుగు దినపత్రిక

## చర్చ జరగాలి.. యువత గెలవాలి

ఇవాళ చట్టసభల్లోకి ఎటువంటి వాళ్ళు వస్తున్నారో మనం చూస్తున్నాం. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పినట్టుగా ఓటు హక్కును 21 ఏళ్ల నుంచి 18 ఏళ్లకు తగ్గించినప్పుడు చట్టసభలకు పోటీ చేసే హక్కును 25 నుంచి 21కి తగ్గిస్తే తప్పేమిటి? ముఖ్యమంత్రి మాక్ అసెంబ్లీలో పాల్గొంటూ మాట్లాడిన మాటలు నిజంగా ఆసక్తికరమైనవి. ఈ సమాజం మొత్తం తప్పనిసరిగా దాని గురించి సీరియస్‌గా ఆలోచించాల్సిన అవసరం ఉన్నది. పోటీ చేసే వయసు 21 ఏళ్లకు తగ్గించినట్టయితే ఎక్కువ సంఖ్యలో యువత రాజకీయాల్లో రాణించడానికి అవకాశం ఉంటుందన్నది రేవంత్ అభిప్రాయం. ఇది మంచి సూ చన. దీనిమీద దేశమంతటా చర్చ జరగాల్సిన అవసరం ఉన్నది. విద్యార్థులు, యువకులు రాజకీయాల్లో పాల్గొనడానికి ఎవరిని స్ఫూర్తిగా తీసుకోవాలి అన్నది ప్రశ్న. మన దేశంలో చట్టసభల వ్యవహార శైలి చూస్తే దీన్నుంచి ఏం నేర్చుకోవాలి అని ఎవరికయినా అనిపించే రీతిలో వాటి నిర్వాకం తయారయిన విషయం ముఖ్యమంత్రికి తెలియంది కాదు కదా. యువతను రాజకీయాల్లోకి ఆహ్వానించడం మంచిదే, కానీ ప్రస్తుతంరాజకీయాలు చేస్తున్న వాళ్ళంతా ఆ యువతకు ఆదర్శంగా నిలబడాల్సిన అవసరం గురించి మాట్లాడాల్సిన సందర్భం ఇది. రాజకీయ నాయకులు అందరూ దాన్ని ఆచరిస్తే భవిష్యత్తులో యువత నుండి మంచి రాజకీయాలు ఆశించే అవకాశం ఉంటుంది. ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి బుల్డోజర్ తో తొక్కిస్తా అనడం ఏంటి, అట్లా మాట్లాడవచ్చా? అని కిషన్ రెడ్డి ధ్వజమెత్తారు. కిషన్ రెడ్డి పార్టీకి చెందిన ఒక పెద్దాయన ఈ దేశంలోనే అతిపెద్ద రాష్ట్రం అయిన ఉత్తరప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఇక్కడ తెలంగాణలో రేవంత్ రెడ్డి బుల్డోజర్లతో తొక్కిస్తానని మాత్రమే చెప్పారు. అక్కడ ముఖ్యమంత్రిగా ఉన్న పెద్దమనిషి నిజంగానే బుల్డోజర్లు నడిపించారు. ఆయన బుల్డోజర్ న్యాయానికి సుప్రీంకోర్టు బ్రేకులు వేసింది నిన్ననే. తన 95 పేజీల తీర్పులో సుప్రీంకోర్టు ధర్మాసనం అనేక వ్యాఖ్యలు చేసింది. చాచా నెహ్రూ పుట్టినరోజు నవంబర్ 14న ఈ దేశం ఇం కా బాలల దినోత్సవం జరుపుకుంటూనే ఉన్నది. ఇం కా అని ఎందుకు అనవలసి వస్తున్నదంటే జవహర్లాల్ నెహ్రూ అనే ఒక నాయకుడు ఈ దేశం కోసం ఎంతో పనిచేశాడని, ఈ దేశాన్ని బ్రిటిష్ వారి పాలన నుండి విముక్తం చేయడానికి జరిగిన పోరాటంలో తన జీవితంలో అధిక భాగం వెచ్చించాడని ప్రస్తుత తరాల ప్రజలకు తెలియకుండా ఉండడం కోసం చా లా పెద్ద ప్రయత్నమే జరుగుతున్నది. జవహర్లాల్ నెహ్రూను ఆర్కిటెక్ట్ ఆఫ్ మోడరన్ ఇండియా అంటారు. ఆధునిక భారత రూపశిల్పి. ఇది ప్రస్తుతం ఈ దేశంలో అధికారంలో ఉన్నవారికి రుచించని విషయం. అందుకే 1964 అనంతరం ఈ దేశంలో కాంగ్రెస్ చేసిన తప్పులన్నిటినీ నెహ్రూకు ఆపాదించే ప్రయత్నం చేస్తూ ఉంటారు. నెహ్రూ విధానాలను విమర్శిస్తున్న, ఆయన ప్రతిష్ఠను మసకబార్చేందుకు శాయశక్తులా కృషి చేస్తున్న ఆ రాజకీయ పార్టీ స్వతంత్ర పోరాటం నాటికి అస్తిత్వంలోనే లేదు. ఈ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన మూడు దశాబ్దాల తరువాత పుట్టిన పార్టీ అది. నెహ్రూ మంచిని జ్ఞాపకం చేసుకోవడం, ఆయన గురించి మంచిగా మాట్లాడుకోవడమంటే కాంగ్రెస్ కు రాజకీయంగా లాభం చేసినట్టుగా భావిస్తుంది ఆ వర్గం. రాజకీయంగా కాం గ్రెస్ పార్టీలో ఉన్నంతమాత్రాన నెహ్రూ కేవలం ఆ పార్టీకి చెం దినవాడే అనుకుంటారు. ఆయన కేవలం రాజకీయ నాయకు డు కాదు, ప్రపంచం మెచ్చిన రాజనీతిజ్ఞుడు. సరే, ఆ విషయం ఎలా ఉన్నా మొత్తానికి ఇప్పటివరకయితే చాచా నెహ్రూ పుట్టినరోజు బాలల దినోత్సవంగా ఇంకా సంబ రం జరుగుతూనే ఉన్నది. కాంగ్రెసేతర పక్షాలు అధికారంలో ఉన్న, ముఖ్యంగా భారతీయ జనతా పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాలలో బాలల దినోత్సవం ఎలా జరుగుతోందో తెలియదు గానీ దేశ ప్రజలు మాత్రం నెహ్రూ పుట్టినరోజును బాలల దినోత్సవంగానే పరిగణిస్తారు. నెహ్రూకు పిల్లలంటే ఎంతో ప్రేమ. నేటి బాలలే రేపటి పౌరులు అన్నవాడు ఆయన. ఈ దేశ భావితరాలకోసం భారత తొలి ప్రధానమంత్రిగా ఆయన వేసిన అభివృద్ధి పునాదులు ఇవాల్టికీ సజీవ సాక్ష్యాలుగా నిలిచి ఉన్నాయి. ఈసారి బాలల దినోత్సవంనాడు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాలల మాక్ అసెంబ్లీ ఒకదానిలో పాల్గొంటూ నేటి యువకులే రేపటి నాయకులు అనే నినాదాన్ని ముందుకు తీసుకువచ్చారు. పూర్వాశ్రమంలో ఆయన పనిచేసిన ఒక రాజకీయపక్షం అయితే అసలు విద్యార్థులకు, యువకులకు రాజకీయాలు ఉండాల్సిన అవసరం లేదన్న విషయం అందరికీ తెలిసిందే. విద్యార్థులు బాగా చదువుకోవాలి, యువకులు తమ కెరియర్ మీద దృష్టి పెట్టాలి తప్ప రాజకీయాల వైపు పో కూడదు అనేది అప్పుడు ఆ పార్టీ సిద్ధాంతం. అందరికీ గుర్తుం డే ఉంటుంది. అప్పట్లో ఆ పార్టీ తన రాజకీయ పక్షంలోని వి ద్యార్థి విభాగాన్ని రద్దు చేసుకున్నది కూడా. విద్యార్థులకు రా జకీయాలు ఉండకూడదు, కార్మికులకు సంఘాలు ఉండకూడదు, యువకులు వివిధ వృత్తుల్లో రాణించి డబ్బు సంపాదిం చే మార్గాలు చూసుకోవాలి అని. ఇటువంటి అభిప్రాయాలు రాజకీయ పార్టీలలో ఉండటం శోచనీయం. ఎందుకంటే ఈ దేశాన్ని ముందుకు నడిపించేవి రాజకీయాలు. విలువలతో కూడిన రాజకీయాలు మన ప్రజాస్వామ్యాన్ని పరిపుష్టం చెయ్యడానికి చాలా అవసరం. అవి యువతవల్లనే సాధ్యం. అయితే కొంతమంది నాయకులు, కొన్ని రాజకీయ పార్టీల అభిప్రాయం ఇందుకు భిన్నంగా ఉంటున్నది. ఆ కారణంగానే కదా ఇవాళ చట్టసభల్లోకి ఎటువంటి వాళ్ళు వస్తున్నారో మనం చూస్తున్నాం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పినట్టుగా ఓటు హక్కును 21 ఏళ్ల నుంచి 18 ఏళ్లకు తగ్గించినప్పుడు చట్టసభలకు పోటీ చేసే హక్కును 25 నుంచి 21కి తగ్గిస్తే తప్పేమిటి? ముఖ్యమంత్రి మాక్ అసెంబ్లీలో పాల్గొంటూ మాట్లాడిన మాటలు నిజంగా ఆసక్తికరమైనవి. ఈ సమాజం మొత్తం తప్పనిసరిగా దాని గురించి సీరియస్ గా ఆలోచించాల్సిన అవసరం ఉన్నది. పోటీ చేసే వయసు 21 ఏళ్లకు తగ్గించినట్టయితే ఎక్కువ సంఖ్యలో యువత రాజకీయాల్లో రాణించడానికి అవకాశం ఉంటుందన్నది రేవంత్ రెడ్డి అభిప్రాయం. ఇది మంచి సూచన. దీనిమీద దేశమంతటా చర్చ జరగాల్సిన అవసరం ఉన్నది. అందుకు అవసరమైన చట్ట సవరణలు తీసుకురావడానికి పార్లమెంట్ మీద ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం కూడా ఉన్నది.

# ముఖ్యమంత్రి చేతుల మీదుగా కాళోజి కళాక్షేత్రం ప్రారంభం

**- ఆవిష్కరించబడ్డ ప్రజా కవి నిలువెత్తు కాంస్య విగ్రహం**

**- 4601.15 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన ప్రారంభం**







హనుమకొండ జిల్లా, నవంబర్ 19 (తీన్మార్ న్యూస్): అద్భుతం ఆవిష్కృతమైంది కలలు కళాకారులకు పుట్టినిల్లుగా పేరుగాంచిన ఓరుగల్లు కళామతల్లి శిఖలో మరో మణిహారం తొడిగారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. జిల్లా ప్రజలు కళాకారులు కళాభిమానులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న కాళోజి కళాక్షేత్రం మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అంతకు ముందు పోలీసు గౌరవ వందనాన్ని ముఖ్యమంత్రి స్వీకరించారు. ముఖ్యమంత్రి హైదరాబాద్ బేగంపేట విమానాశ్రయం నుండి హనుమకొండ కూడా గ్రౌండ్స్ లో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్దకు ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా మధ్యాహ్నం 2.30 కి చేరుకున్నారు. అక్కడ నుండి నేరుగా కాళోజి కళాక్షేత్రానికి చేరుకొని ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క తో కలిసి ముందుగా ప్రముఖ కవి కాళోజి నారాయణరావు నిలువెత్తు కాంస్య విగ్రహాన్ని ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. అనంతరం హనుమకొండ వరంగల్ జిల్లాలకు సంబంధించిన 4601.15 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపణలు ప్రారంభోత్సవాలు ముఖ్యమంత్రి అక్కడ ఏర్పాటు చేసిన స్క్రీన్ ద్వారా చేశారు. అనంతరం కలాక్షేత్ర భవనాన్ని రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. అక్కడ నుండి నేరుగా కాళోజీ కళాక్షేత్ర భవన క్రింది అంతస్తులో కాలోజి నారాయణరావు వ్యక్తిగత జీవితంలోని ప్రత్యేక క్షణాలను ప్రతిబింబించే ఫోటోలు, పురస్కారాలు, వ్యక్తిగత వస్తువులు ప్రదర్శించిన ఆర్ట్ గ్యాలరీని సందర్శించారు. ఏర్పాటు చేసిన ఆర్ట్ గ్యాలరీ ని ముఖ్యమంత్రి సందర్శించారు. ఈ సందర్భంగా కాళోజి ఫౌండేషన్ ప్రతినిధులు వీఆర్ విద్యార్థి, పొట్లపల్లి శ్రీనివాస్ రావులు ముఖ్యమంత్రికి కాళోజీ జీవితం అక్కడి వస్తువుల గురించి వివరించగా ముఖ్యమంత్రి ఆసక్తిగా తిలకించారు. అనంతరం ఆడిటోరియంలో కాళోజి జీవిత విశేషాలతో నిర్మించిన లఘు చిత్రాన్ని కాళోజి ట్రస్ట్ ఫౌండేషన్ సభ్యులు, ప్రజాప్రతినిధులతో కలిసి ముఖ్యమంత్రి విక్షించారు. ఈ సందర్భంగా ప్రముఖ రచయిత అంపశయ్య నవీన్ ట్రస్ట్ సభ్యులు ముఖ్యమంత్రికి పుష్పగుచం అందజేసి శాలువాతో సత్కరించారు. అనంతరం ఆడిటోరియం బయట ఇందిరా ఫెలో షిప్ సభ్యులు, స్థానికి పార్టీ ప్రజా ప్రతినిధులను ముఖ్యమంత్రి కలిశారు. అక్కడ నుండి నేరుగు ఆర్ట్స్ కళాశాల మైదానం లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మధ్యాహ్నం 3.35 ని బయలుదేరారు.





**అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం శంకుస్థాపన వివరాలు:**

కాళోజి కళాక్షేత్రం ప్రారంభం – 90 కోట్లు అండర్ డ్రైనేజీ వ్యవస్థ శంఖుస్థాపన – 4170 కోట్లు
నార్కోటిక్ పోలీస్ స్టేషన్ ప్రారంభం – 12 లక్షలు
నయీమ్ నగర్ బ్రిడ్జి ప్రారంభం – 8.30 కోట్లు
వరంగల్ తూర్పు అభివృద్ధి పనుల శంకుస్థాపన – 3 కోట్లు
పాలిటెక్నిక్ కళాశాల శంఖుస్థాపన – 28 కోట్లు కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ ఆర్ ఆర్ లేఔట్, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు శంఖుస్థాపన – 863 ప్లాట్లు, 5 లక్షల ఏ 43.15 కోట్లు ఫ్లడ్ డ్రైనేజీ సిస్టం శంఖుస్థాపన – 160.3 కోట్లు కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ టౌన్షిప్ ఆవరణలో పిహెచ్సి , ప్రైమరీ స్కూల్, పశు వైద్యశాల శంకుస్థాపన – 13 కోట్లు వరంగల్ పట్టణం రహదారుల అభివృద్ధి శంకుస్థాపన– 49.50 కోట్లు పరకాల నుండి ఎర్రగట్టు గుట్ట రోడ్డు 4 లైన్ల విస్తరణ – 65.0 కోట్లు
కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ లో మౌలిక సాధుపాయల కల్పనకు శంకుస్థాపన %–% 11.6 కోట్లు
వరంగల్ ఎల్ బి నగర్ లో ఉర్దు భవనం శంకుస్థాపన %–% 1.50 కోట్లు ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర పంచాయతీరాజ్, గిరిజన శాఖ మంత్రి ధనసరి అనసూయ, రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రవాణా, బీసీ వెల్ఫేర్పొన్నం ప్రభాకర్, ఐటీ మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ రాజకీయ సలహాదారు కె. కేశవరావు, తెలంగాణ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ముఖ్యమంత్రి వ్యక్తిగత కార్యదర్శి అజిత్ రెడ్డి, ఎంపీలు బలరాం నాయక్, డాక్టర్ కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, మధుసూధనాచారి, గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి, శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డి, కె ఆర్ నాగరాజు, యశస్విని రెడ్డి, ప్రభుత్వ సలహాదారు శ్రీనివాసరాజు, కూడా చైర్మన్ ఇనుగాలా వెంకట్రాంరెడ్డి, ఎంఏ యుడి ప్రిన్సిపాల్ సెక్రెటరీ దానా కిషోర్, రోడ్ల భవనాల శాఖ ప్రత్యేక కార్యదర్శి దాసరి హరిచందన, సమాచార శాఖ కమిషనర్ డాక్టర్ హరీష్, విద్యాశాఖ డైరెక్టర్ నర్సింహారెడ్డి, వరంగల్, హన్మకొండ కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, ప్రావీణ్య, కుడా చైర్మన్ వెంకట్రామిరెడ్డి, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాఖేడేలు ఇతర ప్రజాప్రతినిధులు, రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జ్ఞానాన్ని ప్రసాదించే దేవాలయాలే గ్రంథాలయాలు

**- రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ (సీతక్క)**

**- త్వరలోనే మోడల్ లైబ్రరీగా తీర్చిదిద్దుతాం**

**ముగిసిన 57వ జాతీయ గ్రంథాలయ ఉత్సవాలు**



ములుగు జిల్లా, నవంబర్ 19 (తీన్మార్ న్యూస్): జ్ఞానాన్ని ప్రసాదించే దేవాలయాలే గ్రంథాలయాలని, ములుగు జిల్లా కేంద్రంలోని గ్రంథాలయాన్ని త్వరలోనే మోడల్ గ్రంథాలయంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ – శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క అన్నారు. మంగళవారం 57వ జాతీయ గ్రంథాలయ ఉత్సవాల ముగింపు సమావేశానికి మంత్రి అనసూయ సీతక్క, బానోత్ రవిచందర్, జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ తో కలిసి హాజరై గ్రంథాలయంలో చదువుకుని ఉద్యోగాలు సాధించిన వారిని సన్మానించి, నూతన టాయిలెట్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ ఇందిరా గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని గ్రంథాలయ ఉత్సవాలలో పాల్గొనడం చాలా సంతోషకరంగా ఉందని, బ్యాంకులను జాతీయ చేసిన ఘనత ఇందిరా గాంధీకే దక్కుతుందని వారు చేసిన సేవలను మంత్రి సీతక్క కొనియాడారు. ప్రతి గ్రామంలో విద్యాలయంతో పాటు గ్రంథాలయం కూడా ఉండాలని బడి ద్వారా మన బతుకులు కుటుంబాల భవిష్యత్తు , దేశ భవిష్యత్తు కూడా బడిలోనే నిర్మితం అవుతుందని అదేవిధంగా గ్రంథాలయాల ద్వారా జ్ఞానం లభిస్తుందని తెలిపారు. గ్రామాలలో ఉండే గ్రంథాలయాలను అభివృద్ధి చేసుకోవడం ద్వారా స్థానిక ప్రజలు జ్ఞానవంతులు అవుతారని వారితోపాటు యువతకు ఉపాధి ఉద్యోగాలలో రాణించడంలో గ్రంథాలయాలు కీలకపాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. నూతన ప్రభుత్వం ఏర్పాటు కాగానే కేవలం 10 నెలల కాలంలో 54,000 మందికి ఉద్యోగాలు నియామక పత్రాలు అందించామని తెలిపారు. ఈ గ్రంథాలలో చదివినటువంటి యువత కూడా తొమ్మిది మంది టీచర్ ఉద్యోగాలు సాధించడం సంతోషదాయకంగా ఉందని అన్నారు. రాబోయే రోజుల్లో ఈ గ్రంథాలయం యొక్క అవసరాన్ని దృష్టిలో పెట్టుకొని ఇక్కడ పుస్తకాలు గాని ఇక్కడ వాతావరణం మరిత అభివృద్ధి చేయడం కోసం ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. మోడల్ లైబ్రరీ గా రూపొందించడంలోనే భాగంగా ఈరోజు ఆ టాయిలెట్స్ నిర్మాణం అదేవిధంగా ఈ గ్రంథాలయ స్థలాన్ని కూడా సర్వే చేసుకొని కాంపౌండ్ వాల్ నిర్మించడం చుట్టూ చెట్లు కూడా నాటాలని అధికారులకు సూచించారు. అదే విధంగా ములుగు టౌన్ కూడా అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకోవడానికి ప్రణాళికలు సిద్ధమవుతున్నాయని త్వరలోనే ప్రస్తుతం బస్ స్టేషన్ ఆవరణలోనే మోడల్ బస్టాండ్ నూతన నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరుగుతుందని గత వర్షాకాలం వల్ల పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను త్వరలోనే పూర్తి చేస్తామని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ములుగు జిల్లా కేంద్రంలోని గ్రంథాలయాన్ని స్థానిక యువత నిరుద్యోగులు ఎంతగానో ఉపయోగించుకుంటున్నారని, గత కొద్దిరోజుల క్రితం గ్రంథాలయ పర్యవేక్షణకు వచ్చిన సమయంలో అనేకమంది యువత పోటీ పరీక్షలకు సిద్ధం అవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. గ్రంథాలయానికి వచ్చే వారికి మధ్యాహ్నం భోజనం అందించడం చాలా సంతోషకరమైన విషయం అని పోటీ పరీక్షల్లో ఇక్కడ చదువుకున్న వారు ఉద్యోగాలు సాధించడం మరి ఎంతో మంది యువతకు స్ఫూర్తి దాయకమని పేర్కొన్నారు. మంత్రి సీతక్క ఆదేశాల మేరకు గ్రంథాలయాన్ని మోడల్ గ్రంథాలయంగా త్వరలోనే తీర్చిదిద్దడం జరుగుతుందని పాఠకులకు కావలసిన నూతన పుస్తకాలు ఉపాధి విద్య ఉద్యోగాలకు అవసరమయ్యే వనరులను కూడా అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంపత్ రావు, జిల్లా పంచాయతీ అధికారిదేవరాజ్, డి డబ్ల్యూ ఓ శిరీష తదితరులు పాల్గొన్నారు

# విలువలతో కూడిన జర్నలిజం చేయాలి

**- ములుగు జిల్లా డిఎస్పి రవీందర్**

ములుగు, నవంబర్ 19 (తీన్మార్ న్యూస్): నేటి సమాజంలో విలేకరులు విలువలతో కూడిన జర్నలిజం చేయాలని ములుగు డిఎస్పి రవీందర్ అన్నారు. ఈ మేరకు మంగళవారం ములుగు డిఎస్పి రవీందర్ ను ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బానోతు వెంకన్న, గౌరవ అధ్యక్షుడు భూక్య సునీల్ మర్యాదపూర్వకంగా కలిసీ, పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా డిఎస్పి రవీందర్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా జర్నలిస్టులు పనిచేయాలని,






వార్త కథనాలు ప్రచురించే సమయంలో ఒకటికి రెండుసార్లు విషయాలను తెలుసుకొని అధికారులను సంప్రదించి వార్తలను ప్రచురించాలని సూచించారు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి సమస్యల సాధనకు ప్రభుత్వానికి తోడ్పాటును అందించాలని అన్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి జర్నలిజం వృత్తికి పన్నె తెచ్చేలా పనిచేయాలని సూచించారు. వారితో పాటు టియుడబ్ల్యూజే ఐజేయు దాడుల నివారణ కమిటీ అధ్యక్షుడు జాలిగాపు శ్రీనివాస్, ఐజేయు నాయకులు బిక్కనూరు సుమన్ ఉన్నారు.

# అక్రమ అరెస్ట్ లను ఖండిస్తున్నాం



**దళిత బంధు లబ్ధిదారులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు**

మంగపేట, నవంబర్ 19 (తీన్మార్ న్యూస్): వరంగల్ లో జరిగే సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభ సందర్భంగా, మంగళవారం మంగపేట మండలం పోలీస్ స్టేషన్ లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు చిట్టీమల్ల సమ్మయ్య, నిమ్మగడ్డ ప్రవీణ్, బియ్యని శ్రీను, రాజమల్ల సుకుమార్, పూజారి సతీష్ లను ముందస్తుగా అక్రమ అరెస్ట్ చేశారు. వారు మాట్లాడుతు ప్రజాపాలన అని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారు అన్నారు. ప్రశ్నించిన వారిని ముందస్తు అరెస్టు చేయడం సరికాదని అన్నారు.

# దివ్యాంగులకు ఆటల పోటీలు

**- జిల్లా సంక్షేమ శాఖ అధికారి కె. శిరీష**



మహబూబాబాద్ జిల్లా, నవంబర్ 19 (తీన్మార్ న్యూస్): అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం- 2024 పురస్కరించుకొని దివ్యాంగుల జిల్లా స్థాయి ఆటల పోటీలు తేదీ.23-11-2024 న జిల్లాలో దివ్యాంగులకు ఈ నెల 23న ఎన్.టి.ఆర్ స్టేడియం మహబూబాబాద్ నందు దివ్యాంగులకు ఆటల పోటీలు జరుగునని, జిల్లా స్థాయిలో జరిగే ఆటల పోటీలలో పాల్గొనే దివ్యాంగులు జూనియర్ విభాగం వయస్సు వారు 10–17 సంవత్సరాలు మరియు సీనియర్ విభాగంలో 18–54 సంవత్సరాలు వారికి షాట్పుట్, చెస్, క్యారమ్ పోటీలు బాల బాలికలకు విడివిడిగా ఆటల పోటీలు నిర్వహిస్తున్నాము. కావున ఈ పోటీలలో స్పెషల్ స్కూల్ పిల్లలు, దివ్యాంగులు పాల్గొని జిల్లా స్థాయి ఆటల పోటీలను దిగ్విజయం చేయవలసినదిగా, జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో ఉన్న వారిని రాష్ట్ర స్థాయి పోటీలకు పంపబడునని జిల్లా సంక్షేమ శాఖ అధికారి కె. శిరీష నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ఇతర వివరముల కొరకు 9133415312 సంప్రదించాలని పేర్కొన్నారు.

# సీఎం సభకు భారీగా తరలిన కాంగ్రెస్ నాయకులు



ఆత్మకూరు: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై సంవత్సరం గుడుస్తున్న సందర్భంగా ప్రజా పాలన విజయోత్సవంలో ఇందిరా గాంధీ మహిళా శక్తి సభను వరంగల్ లో తలపెట్టింది. ఈ సభకు మండలంలోని కటాక్షపూర్ గ్రామ ఇంచార్జి కాంగ్రెస్ మండల అధికార ప్రతినిధి ఎంఏ గఫూర్ అంధ్వర్యంలో కటాక్ష పూర్ గ్రామం నుండి సభకు 100 మంది కాంగ్రెస్, నాయకులు కార్యకర్తలు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు, ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేస్తున్నాం

**- తండాల అనుసంధానం కోసం లింక్ రోడ్లకు అధిక ప్రాధాన్యత**

**- నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ రోడ్ల పనులు చేయాలి**

**- రాష్ట్ర మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క)**



ములుగు జిల్లా నవంబర్ 19 (తీన్మార్ న్యూస్): ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేస్తున్నామని, మారుమూల ప్రాంతాలలోని చిన్న చిన్న తండల అనుసంధానం కోసం లింకు రోడ్లకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ – శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క అన్నారు. మంగళవారం ములుగు మండలంలో రెండు కోట్ల ఇరవై లక్షల రూపాయల నిధులతో నిర్మిస్తున్న జాకరం నుండి ఇంచేర్పపల్లి బీటీ రోడ్డు,80 లక్షల రూపాయల నిధులతో నిర్మిస్తున్న వెంకటేశ్వర్ల పల్లె నుండి మాడా లక్ష్మారెడ్డిపల్లె బీటీ రోడ్డు,80 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న ఆర్ అండ్ బి రోడ్ నుంచి ఏసునగర్ బీటీ రోడ్డు,ఒక కోటి యిరవై లక్షల రూపాయల నిధులతో నిర్మిస్తున్న ఆర్ అండ్ బి రోడ్ నుంచి దేవనగర్ వయ యపలగడ్డ్ బీటీ రోడ్డు లను మంత్రి అనసూయ సీతక్క, జిల్లా గ్రంధాలయ చైర్మన్ బానోత్ రవిచందర్, జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్, లతో కలిసి నూతనంగా ఏర్పాటు చేసే రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని గ్రామాలకు రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేయడానికి పంచాయతీరాజ్ శాఖ ద్వారా 12 వేల కోట్ల రూపాయల నిధులు కేటాయించడం జరిగిందని, రాష్ట్ర ప్రభుత్వం లింకు రోడ్లపై అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ – శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. నూతనంగా చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులనునాణ్యతతో పూర్తి చేయాలని, నాసిరకంగా పనులు చేసే కాంట్రాక్టర్లు, అధికారులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి ఒక్కరూ రోడ్లకు ఇరువైపులా చెట్లను నాటాలని, చెట్లతోనే మానవ మనుగడ ముడిపడి ఉందని అన్నారు. మల్లంపల్లిలోని ఉమర్ ఖాన్ కు చెందిన భూములను గుర్తించి పేదలకు పంపిణీ చేస్తామని, ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని, రానున్న రోజులలో మిగిలిపోయిన హామీలను అమలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. సన్న వడ్లు పండించిన రైతులకు 500 రూపాయల బోనస్ అందిస్తున్న దని, రైతు పండించిన ప్రతి గింజలు కొనడమే కాకుండా రైతు భరోసా అమలు చేస్తామని సీతక్క అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ యస్ ఇ అజయ్ కుమార్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు అంతకుముందు జాతీయ రహదారి డివైడర్ మధ్యలో ఎవెన్యు ప్లాంటేషన్ మొక్కలను మంత్రి అనసూయ సీతక్క, ములుగు జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవి చంద్ర కలెక్టర్ దివాకర్ టీఎస్ తో కలిసి నాటి నీరు పోశారు. ఈ జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్, జిల్లా సంక్షేమ అధికారి శిరీష ములుగు ఎంపిడిఓ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# నూతన జాతీయ విద్యా విధానం రద్దుకై పోరాడుదాం

**డాక్టర్ ఎం.ఎఫ్ గోపీనాథ్**





హనుమకొండ, నవంబర్ 19 (తీన్మార్ న్యూస్): డిఎస్ఎ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో భవిష్యత్ కార్యాచరణ అనే అంశంపై విద్యార్థుల సదస్సును మంగళవారం కాకతీయ యూనివర్సిటీలోని బాటనీ సెమినార్ హాల్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి డిఎస్ఎ రాష్ట్ర కన్వీనర్ కామగోని శ్రావణ్ అధ్యక్షత వహిస్తూ డా. బీఆర్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే స్ఫూర్తితో నూతన జాతీయ విద్యా విధానం (ఎన్ఈపి) – 2020 రద్దుకై పోరాడాలని విద్యార్థులకు పిలుపు నిచ్చారు. ముఖ్య వక్తలుగా విచ్చేసిన డా. యం ఎఫ్ గోపినాథ్, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ వెంకటదాస్ ల హాజరై మాట్లాడుతూ కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల రాకతో ప్రభుత్వ విద్య పూర్తిగా నిర్వీర్యం అవుతుందనీ కామన్ స్కూల్ విద్యా విధానం, శాస్త్రీయ విద్య, ఉచిత నిర్బంద విద్యను ప్రభుత్వం అమలు చెయ్యాలన్నారు. అలాగే విద్యా సంస్థల్లో కుల, మత వివక్షకు వ్యతిరేకంగా విద్యార్థులు ఐక్య ఉద్యమాలు చేయాలనివారు పిలుపునిచ్చారు. అదేవిధంగా డిఎస్ఎ రాష్ట్ర కో–కన్వీనర్లు గణేష్, శివలు మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియింబర్స్మెంట్ లను వెంటనే విడుదల చేయాలని, ప్రైవేట్ యూనివర్సిటీ బిల్లులో భాగంగా 'స్కిల్ యూనివర్సి టీ' ఏర్పాటు రద్దుకై ఉద్యమించాలని, ప్రభుత్వ విద్యా రంగ సంస్థలలో మౌలిక వసతుల కల్పనకై ఉద్యమిస్తూ, విద్యా ప్రయివేటీకరణ, కాషాయికరణకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సుకు డెమొక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ విద్యార్థి సభ్యులు, వివిధ విద్యార్థి సంఘ నాయకులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇందిరా గాంధీ సేవలు మరువలేనివి

**- గరిబీ హఠాఓ అనే నినాదంతో పేదలకు సంక్షేమ ఫలాలు**

**- ఘనంగా ఇందిరా గాంధీ జయంతి**



దేవరకద్ర, నవంబర్ 19 (తీన్మార్ న్యూస్): ఇందిరాగాంధీ సేవలు ఎన్నటికి మరువలేమని,దివంగత మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారని వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లెపాగ ప్రశాంత్ అన్నారు. వనపర్తి జిల్లా మదనాపురం మండలం కేంద్రంలో ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఆమె విగ్రహనికి ఘనంగా నివాళులు అర్పించిన వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లెపాగ ప్రశాంత్ మరియు మండల, గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశపు మొట్టమొదటి ఏకైక మహిళా ప్రధానమంత్రి ఇందిరాగాంధీ దేశానికి ఎన్నో సేవలు చేశారని, దేశం అభివృద్ధి చెందడంతో ఆమె పాత్ర ఎంతో వుందని అన్నారు. ఇందిరా గాంధీ ప్రధానిగా బ్యాంకులను జాతీయం చేయడం జరిగిందని తెలిపారు. గారిబి హటావో నినాదంతో పేదరికాన్ని పారద్రోలడానికి కృషి చేసిందని సూచించారు. హరిత విప్లవం,20 సూత్రాల పథకం వంటి ఎన్నో విప్లవాత్మక నిర్ణయాలు తీసుకొన్ని దేశం ఆర్థికంగా బలంగా రూపొందే విధంగా ఇందిరా గాంధీ కృషి చేశారని తెలిపారు. మొదటి మహిళా ప్రధానిగా దేశానికి ఇందిర చేసిన సేవలను కొనియాడారు.గరిబీ హఠాఓ అనే నినాదంతో పేదలకు సంక్షేమ ఫలాలను అందించారన్నారు. బ్యాంకులను జాతీయం చేయడంతో పాటు జమిందారి వ్యవస్థను రద్దు చేసి వెట్టి చాకిరీని ర్మూలనకు కృషి చేశారన్నారు. అదేవిధంగా ఇందిరా గాంధీ దేశమంతా పర్యటించి గరిబి హటావో అనే నినాదంతో ఏవిందగా ముందుకు వెళ్ళాలని, అదే తీరున రాహుల్ గాంధీ దేశమంతా పర్యటించి దేశ సమైక్యతను కాపాడాలని పిలుపు నిచారని ఆయన అన్నారు. ఇందిరా గాంధీ సేవలు ప్రజలు ఎన్నటికి గుర్తుపెట్టుకుంటారని అన్నారు. అనంతరం, గవర్నమెంట్ హాస్పిటల్లో పండ్లు పంచిపెట్టిన మండల గ్రామ నాయకులు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా రాచాల జన్మదిన వేడుకలు

**- భారీగా హాజరైన అభిమానులు**

**- విజయవంతమైన రక్తదాన శిబిరం**

**- రాచాలకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే జిఎంఆర్**



దేవరకద్ర, నవంబర్ 19 (తీన్మార్ న్యూస్): బిసి పొలిటికల్ జెఏసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. మంగళవారం రాచాల జన్మదినాన్ని పురస్కరించుకుని వనపర్తి జిల్లా కొత్తకోట పట్టణంలోని బిపిఆర్ గార్డెన్లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మరియు రాచాల యుగంధర్ గౌడ్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. రక్తదాన శిబిరంలో రాచాల అభిమానులు, యువకులు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ వేడుకలకు దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి హాజరై రాచాలకు శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. దేవరకద్ర మరియు వనపర్తి నియోజకవర్గాల నుంచి యువత, మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి రాచాలను శాలువాలతో సన్మానించి పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అభిమానుల సమక్షంలో రాచాల కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా అభిమానులను ఉద్దేశించి రాచాల మాట్లాడుతూ బిసి పొలిటికల్ జెఏసి సమాజంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలకు ఎల్లప్పుడు అండగా ఉంటుందని, భావితరాల భవిష్యత్ కోసం అనునిత్యం కృషి చేస్తామన్నారు. పేద ప్రజలకు ఎక్కడ అన్యాయం జరిగినా రాకెట్ స్పీడుతో వాలిపోతానని, సమాజంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలను చైతన్యం చేయడమే తన లక్ష్యమన్నారు. అన్యాయం ఎక్కడ జరిగినా అక్కడ నిలబడి పోరాటం చేసి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తానన్నారు.స్వచ్ఛందంగా వేలాదిగా తరలివచ్చి తనను ఆశీర్వదించిన నాయకులకు, అభిమానులకు, శ్రేయోభిలాషులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సభకు హాజరైన మహిళలు రాచాలపై పాటలు పాడిఉర్రుతలూగించారు. అనంతరం రెడ్ క్రాస్ సొసైటీ సిబ్బందిని నిర్వాహకులు సన్మానించారు. అంతకుముందు ఉదయం తెలంగాణ చౌరస్తాలో ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ఆమె చిత్ర పటానికి నివాళులు అర్పించి అక్కడి నుంచి డప్పులతో భారీ ర్యాలీతో సభా వేదికకు చేరుకున్నారు.

# టీఎస్సెస్ కార్యక్రమాలను ముమ్మరంగా చేయాలి

**అదనపు కలెక్టర్ అశోక్ కుమార్**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, నవంబర్ 19 (తీన్మార్ న్యూస్): ప్రజాపాలన ప్రజా విజయోత్సవ వేడుకల సందర్భంగా, తెలంగాణ సాంస్కృతిక సారథి (టీఎస్సెస్) కళాకారులు ప్రజాపాలన కళా యాత్ర కార్యక్రమాలను ముమ్మరంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. మంగళవారం ఐడీఓసీ కార్యాలయంలో సమాచార పౌర సంబంధాల శాఖ మరియు సాంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేదీ నుండి వచ్చే నెల 7వ తేదీ వరకు నిర్వహించనున్న ప్రజపాలన కళాయాత్ర వాహనాలను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమాలు నిర్వహణకు తయారు చేసున షెడ్యూల్ ప్రకారం ఎలాంటి డీవియేషన్ రాకుండా కళాయాత్ర కార్యక్రమాలు చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలపై గ్రామ, మున్సిపల్ వార్డుల్లో విస్తృతంగా టీఎస్సెస్. కళాకారులు తమ ఆటా పాటలు ద్వారా అవగాహన కల్పించడం ఈ కళా యాత్ర ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రతి రోజు మూడు గ్రామాల్లో ఆటపాటలు ప్రదర్శనలు నిర్వహించాలని అన్నారు. కనీసం గంటన్నర పాటు ప్రతి కార్యక్రమం కొనసాగుతుందని, ప్రజల శ్రద్ధ ఆకర్షించేలా ప్రదర్శనలతో ప్రణాళిక రూపొందించామని అట్టి.ప్రణాళికలు ప్రకారం కళాయాత్ర నిర్వహించాలని సూచించారు. టీఎస్సెస్ కళాకారులు, గ్రామీణ ప్రజలను చైతన్యపరిచే విధంగా ప్రదర్శనలు అందించాలని, ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వ పథకాలను చేరువ చేసే విధంగా కళా ప్రదర్శనలు జరగాలని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రాధాన్యంతో కూడిన షెడ్యూల్ ప్రకారం యాత్రలు కొనసాగాలి. ప్రజాపాలన కళా యాత్రలో ప్రజలు, అధికారులు, గ్రామ పెద్దలు ఉత్సాహంగా పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమాలను మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఏదేని అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్వో శ్రీనివాస్, పరిశ్రమల శాఖ జిఎం.సిద్ధార్థ, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, డిఎం రాములు, టీఎస్సెస్ కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ముదిరాజ్ మహాసభ నూతన కమిటీల ఎన్నిక



మల్హర్, నవంబర్ 19 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు డా. బండ ప్రకాష్ ఆదేశాల మేరకు భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలంలో ముదిరాజ్ మహాసభ మండల కమిటీ మరియు యువజన కమిటీ అదేవిధంగా విలేజ్ కమిటీలు వేయడం జరిగింది ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు అక్కినేని సమ్మయ్య ముదిరాజ్ మరియు జిల్లా యువత ఉపాధ్యక్షులు ముద్రవేణి సురేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో వేయడం జరిగింది దీనికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు జోర్కసదయ ప్రధాన కార్యదర్శి వేముల రాజమౌళి ఉపాధ్యక్షులు జోడు శ్రీను జిల్లా యువత అధ్యక్షులు మారబోయిన ధనంజయ్ ప్రధాన కార్యదర్శి పిట్టల కేశవులు కాటారం మండల అధ్యక్షులు ఓలపు రాజబాబు హాజరయ్యారు. ముదిరాజ్ మహాసభ మండల ప్రధాన కార్యదర్శి చొప్పరి రాజు ముదిరాజ్ ఉపాధ్యక్షులు కుంట సదానందం ముదిరాజ్ జోడు సది ముదిరాజ్ కార్యదర్శి ఇండ్ల మహేందర్ ప్రచార కార్యదర్శి బోనగిరి లక్ష్మణ్ సహకార కార్యదర్శి జోడు శ్రీను ముఖ్య సలహాదారుడు జోడి చంద్రయ్య ముదిరాజ్ మహాసభ యువత మండల అధ్యక్షులు ఆకుల సతీష్ ముదిరాజ్ ఉపాధ్యక్షులు కొంతం దేవేందర్ ముదిరాజ్ ప్రధాన కార్యదర్శి దుండి రమేష్ ముదిరాజ్ ప్రచార కార్యదర్శి పేయల సురేష్ ముఖ్య సలహాదారుడు ఆకుల నరేష్ కోశాధికారి కుంట సతీష్ ముదిరాజ్ మహాసభ తాడిచర్ల గ్రామ కమిటీ అధ్యక్షులు బొంతల శంకర్ ఉపాధ్యక్షులు కుంట భూమయ్య చిగిరి శ్రీను ప్రధాన కార్యదర్శి చిగిరి సది కోశాధికారి చిగురు కాంతి కుమార్ ప్రచార కార్యదర్శి ఆకుల సదానందం సహాయక కార్యదర్శి ఆకుల సది ముదిరాజ్ మహాసభ తాడిచర్ల యువత అధ్యక్షులు ముద్రవేణి నితిన్ ఉపాధ్యక్షులు గంగుల శ్రావణ్ ప్రధాన కార్యదర్శి గోస్కుల ప్రశాంత్ కోశాధికారి ఆకుల మహేష్ ప్రచార కార్యదర్శి ఆకుల ఓంకార్ సహాయక కార్యదర్శి చొప్పరి రాకేష్ ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో కుల కుల పెద్ద మనుషులు ఆకుల పర్వతాలు ఆకుల నర్సింగ్గం కారుపాకుల శంకర్ గోస్కుల లక్ష్మయ్య సొసైటీ డైరెక్టర్ బోనగిరి ఓదెలు కుల సభ్యులు అందరూ పాల్గొనడం జరిగింది.

# కుటుంబ సర్వే కై హెల్ప్ లైన్ నంబర్ 8978180036



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, నవంబర్ 19 (తీన్మార్ న్యూస్): భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వేలో ఇప్పటి వరకు సర్వే చేయబడని కుటుంబాలు తమ వివరాలను నమోదు చేయించుకు నేందుకు హెల్ప్ లైన్ నంబర్ 8978180036 కు కాల్ చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని రెండు పడక గదుల ఇండ్ల సముదాయంలోని 23వ బ్లాకులో జరుగుతున్న ఇంటింటి కుటుంబ సర్వేను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. భూక్యా కవిత, కుమార్ నివాసాల్లో సర్వే కార్యకలాపాలను పరిశీలించి, సర్వే నిర్వహిస్తున్న ఎన్యూమరేటర్ కార్తీక్ నమోదు చేస్తున్న వివరాలను పరిశీలించారు.

**సర్వే వివరాలు**

23వ బ్లాకు పరిధిలో మొత్తం 208 ఇండ్లు ఉండగా, ఇప్పటి వరకు 180 ఇండ్ల సర్వే పూర్తయిందని ఎన్యూమరేటర్ వివరించారు. రానున్న రెండు రోజుల్లో మిగిలిన ఇండ్ల సర్వే పూర్తి చేయాలి అని కలెక్టర్ సూచించారు. సర్వే నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ కలెక్టర్ ఎన్యూమరేటర్ కార్తీక్‌ను అభినందించారు.

**నీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం**

23వ బ్లాకు పరిధిలో నీటి సమస్యలపై స్థానికులు చేసిన విజ్ఞప్తికి కలెక్టర్ స్పందించారు. నీటి నిల్వ ట్యాంక్ పరిశీలించి, సరఫరా కోసం మోటారును ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉన్నదని గుర్తించామని, విద్యుత్ అధికారులతో చర్చించి, సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ నోడల్ అధికారి సిద్ధార్థ, ఆర్డీఓ మంగిలాల్, తహసీల్దార్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ, ఎస్సి, ఎస్టీ హాస్టల్లోనీ వార్డెన్లు స్థానికంగా ఉండడం లేదు

**- ఉన్నతాధికారులు స్పందించి సస్పెండ్ చేయాలి**

**- బహుజన్ సమాజ్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు కాడపాక రాజశేఖర్**



ములుగు, నవంబర్ 19 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా వ్యాప్తంగా ఉన్న బీసీ, ఎస్సి, ఎస్టీ హాస్టల్లోనీ వార్డెన్లు స్థానికంగా ఉండడం లేదని స్థానికంగా లేని వారిని ఉన్నతాధికారులు స్పందించి సస్పెండ్ చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు కాడపాక రాజశేఖర్ వర్మ అన్నారు. ఆయన మాట్లాడుతూ బహుజన్ సమాజ్ పార్టీ నిర్వహిస్తున్న జనకళ్యాణ్ దివాస్ కార్యక్రమంలో భాగంగా కొన్ని హాస్టలను సందర్శించడం జరిగింది. హాస్టల్లో వార్డెన్స్ ఉండడం లేదు అదేవిధంగా కొంతమందికి రెండు లేదా మూడు హాస్టల్స్ ఇన్చార్జిగా ఉండేసరికి వారు హాస్టల్స్ ను సరిగా పట్టించుకోవడం లేదు మరియు పిల్లలకు మెనూ ప్రకారం భోజనం పెట్టడం లేదు.కొన్ని హాస్టల్లో మౌలిక వసతులు లేవు, మంచినీటి సౌకర్యం లేదు.అందువలన పిల్లలు చాలా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన అన్నారు ఇప్పటికైనా స్థానిక ఉన్నతాధికారులు హాస్టలను సందర్శించి స్థానికంగా లేని వార్డెన్లను సస్పెండ్ చేయాలని ఆయన కోరారు.

# ప్రజా పాలన కళాయాత్ర ప్రారంభం

### జెండా ఊపి వాహనాన్ని ప్రారంభించిన కలెక్టర్ డిసెంబర్ -7 దాకా కొనసాగనున్న కళాయాత్ర ఉత్సవాలు



మహబూబాబాద్ జిల్లా నవంబర్ 19 (తీన్మార్ న్యూస్): ప్రజా పాలన కళాయాత్ర సమాచార, జిల్లా పౌర సంబంధాల అధికారి ఆద్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక కళాకారులతో వాహనాన్ని ప్రత్యేకంగా ఫ్లెక్సీ బ్యానర్ల తో సిద్ధం చేయగా, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు, రెవెన్యూ, లెనిన్ వత్సల్ టోప్పో, కే.వీరబ్రహ్మాచారి లు ప్రారంభించారు. ప్రజా విజయోత్సవాలు ఈ నెల 19-11-2024 నుంచి డిసెంబర్ 07-12-2024 జిల్లాలోని మహబూబాబాద్, మరిపెడ, డోర్నకల్, తొర్రూరు మున్సిపాలిటీలు, 18 మండలాల్లోని ఆయా గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వ అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలు మహాలక్ష్మి, ఇందిరా మహిళాశక్తి, గృహ జ్యోతి, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్లపై టీం లీడర్లు గిద్దె రాంనరసయ్య, బండ వెంకన్న, రవీందర్ గౌడ్, నేతృత్వంలో ప్రచారం చేయనున్నారు. మున్సిపాలిటీలోని ఆయా వార్డుల్లో, ప్రతి మండలం నుంచి మూడు గ్రామాల్లో కార్యక్రమాలు నిర్వహించను న్నారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్ఓ పి.రాజేంద్రప్రసాద్, డి సి ఓ వెంకటేశ్వర్లు, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు వడ్డేబోయిన శ్రీనివాస్, డిహెచ్ఓ మరియన్న, డీఏవో విజయనిర్మల, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కిష్టిపాటి అంజిరెడ్డి కుటుంబీకులకు ఆత్మీయ పరామర్శ

### - కిష్టిపాటి కామేశ్వరమ్మ మరణం బాధాకరం
### - గుంటకండ్ల జగదీష్ రెడ్డి పరామర్శ



పాలకవీడు నవంబర్ 19 (తీన్మార్ న్యూస్): పాలకీడు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కిష్టిపాటిఅంజిరెడ్డి మాతృమూర్తి కిష్టిపాటీ కామేశ్వరమ్మ ఇటీవల అనారోగ్యంతో స్వర్గస్థులు కాగా తెలంగాణ రాష్ట్ర విద్యుత్ శాఖ మాజీ మంత్రివర్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి పాలకీడు మండలం గుడుగుంట్ల పాలెంలో వారి ఇంటికి వెళ్లి కామేశ్వ రమ్మ చిత్రపటానికి అంజలి ఘటించి, వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. వీరితోపాటు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, హుజూర్నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి, కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు అంజిరెడ్డి కుటుంబీకులను పరామర్శించి, ధైర్యం చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా నాయకులు మారిపెద్ది శ్రీనివాస్ షోయబ్,నియోజకవర్గ నాయకులు, కొప్పుల సైదిరెడ్డి, కడియం వెంకటరెడ్డి, జక్కుల నాగేశ్వరరావు, అరిబండి సురేష్ బాబు, దొండపాటి అప్పిరెడ్డి, జయబాబు, పచ్చిపాల ఉపేందర్, బెల్లంకొండ అమర్, చెన్నబోయినా సైదులు యాదవ్, రాపోలు నవీన్, పసుపులేటి సైదులు, తాటికొండ వెంకట రెడ్డి, మాషెట్టి శ్రీహరి, రామ్ సైదులు, పల్లెపంగు నాగరాజు, రామారావు, గౌస్, బేత శివారెడ్డి, మహబూబ్ అలీ, నాగుల్ మీరా, వట్టే ఎల్లయ్య , పెరుమాల్ల సతీష్ , మమత, భిక్షం, లక్ష్మినారాయణ, వెంకట రెడ్డి, వెంకట్ నాయుడు, జాన్ రెడ్డి, లక్మరెడ్డి, మరియు పాల్గొన్నారు పాలకీడు, నేరేడుచర్ల మండలాల నాయకులు పలువురు పాల్గొన్నారు.

# ఎంపీని మర్యాదపూర్వకలు కలిసిన బంగ్లా

### మక్తల్ నియోజకవర్గ సమస్యలపై చర్చ



ఆత్మకూర్, నవంబర్ 19 (తీన్మార్ న్యూస్): మహబూబ్నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మను మంగళవారం రోజు హైదరాబాదులోని తన నివాసంలో లగచర్ల ఘటనలో భాగంగా మొయినాబాద్ దగ్గర నార్సింగ్ పోలీసులు అరెస్టు చేసిన విషయాన్ని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి తెలుసుకొని హుటా హుటిన వెళ్లి డీకే అరుణమ్మను పరామర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ మహబూబ్నగర్ పార్లమెంటు పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లోని బిజెపి కార్యకర్తలు నాయకులు మరియు సామాన్య ప్రజానికం మీ వెన్నంటేనే ఉంటుందని అసలు నేరస్తులను వదిలిపెట్టి అమాయక ప్రజలను జైలు పాలు చేయడం హేమనీయం అని ఓట్లేసిన లగచర్ల గ్రామస్తులని పరామర్శించడానికి డీకే అరుణమ్మ వెళ్తుంటే దారిలోనే అడ్డగించి అరెస్టు చేయడం దురదృష్టకరమని కాంగ్రెస్ పార్టీ నాయకులు వాళ్ళ గోతి వాళ్లే తవ్వుకుంటున్నారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం కూడా పూర్తికాలేదు ఇంతలోనే తెలంగాణ ప్రజలు రేవంత్ రెడ్డి పాలను సహించుకుంటున్నారని ఎన్నికల ముందు ఇచ్చిన గ్యారెంటీలను హామీలను గాలికి వదిలేసి రైతాంగం నడ్డి విరిచి మోసం చేసిన ముఖ్యమంత్రి ఖజానా ఖాళీ అయిందని చెప్తూ మూసినది సుందరి కన్నాకు లక్ష 50 వేల కోట్ల రూపాయలు ఎక్కడి నుండి తెస్తారని ప్రశ్నించారు. అదే విధంగా మక్తల్ నియోజకవర్గంలోని పలు సమస్యలపై వారు చర్చించారు వీలైనంతగా త్వరగా ఎంపీ నిధులతో కేంద్రం నిధులతో నియోజకవర్గంలోని పలు సమస్యలకు పరిష్కారం చూపుతున్నని డీకే అరుణమ్మ మాట ఇచ్చారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి తెలిపారు.

# శ్రీ సీతారామ చంద్రస్వామి దేవాలయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్



జనగామ జిల్లా, నవంబర్ 19 (తీన్మార్ న్యూస్): లింగాల గణపురం మండలంలోని జీడికల్లులో ఈ నెల 19,20,21 తేదీలలో శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని మంగళవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఆలయాన్ని సందర్శించారు. స్వామివారి ఎదుర్కోలు సందర్భంగా అక్కడ నిర్వహించిన పలు కార్యక్రమాలను కలెక్టర్ తిలకించారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పరిశీలిస్తూ గుట్టపై ఉన్న గుండం ను, స్వామి వారి కళ్యాణం కొరకు చేపట్టిన ఏర్పాట్లను, భక్తుల కోసం నిర్మించిన చలువ పందిళ్లను, త్రాగునీటి ఏర్పాట్లు, పార్కింగ్ ప్రదేశాలను, లైటింగ్ ఏర్పాట్లను, రహదారి మరమ్మత్తులను కలెక్టర్ సందర్శించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు తగు సౌకర్యాలు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. కాగా ఈ నెల 20వ తేదీన స్వామి వారి కళ్యాణ మహోత్సవం, 21వ తేదీన రథోత్సవం ఉంటాయని ఆలయ అర్చకులు వివరించారు. ఈ కార్యక్రమంలో జనగామ ఆర్డీఓ గోపిరామ్, దేవాలయ ఈవో వంశీ, ఆలయ అర్చకులు, వివిధ శాఖల అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన విజయోత్సవాల ప్రచార వాహనాలను జెండా ఊపి ప్రారంభించిన కలెక్టర్



జనగామ జిల్లా, నవంబర్ 19 (తీన్మార్ న్యూస్): ప్రజాపాలన విజయోత్సవాలపై ఏర్పాటుచేసిన 2 ప్రచార వాహనాలను మంగళవారం కలెక్టర్ కార్యాలయ ఆవరణలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ప్రజాపాలన విజయోత్సవాలు-2024 లో భాగంగా ఈ నెల19 నుండి డిసెంబర్ -7 వరకు తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులతో కళాయాత్ర కొనసాగించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. జనగామ డివిజన్ కు 11మంది, స్టేషన్ఘన్పూర్ డివిజన్ కు 10 మంది మొత్తం 21 మంది కళాకారులకు 2 వాహనాలను ఫ్లెక్సీ బ్యానర్లతో, మైక్ సిస్టంలతో ప్రచార వాహనాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ ప్రచార వాహనాలు ప్రజా పాలన విజయోత్సవాల పై నవంబర్ 19వ తేదీ నుంచి డిసెంబర్ 07వ తేదీ వరకు జనగాం జిల్లా లోని జనగామ, స్టేషన్ ఘనపూర్ డివిజన్ లల్లోని ఆయా గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలలో భాగంగా మహాలక్ష్మి పథకం క్రింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరా మహిళాశక్తి , గృహ జ్యోతి, గృహ లక్ష్మీ, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్లు , యువతకు ఉద్యోగ అవకాశాలు, స్కిల్ యూనివర్సిటీ, రెసిడెన్షియల్ స్కూల్స్, స్వయం సహాయక సంఘాలకు రుణాల పై తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు చే ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి కె.శ్రీనివాసరావు, కార్యాలయం సిబ్బంది, తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేస్తున్నాం

### - తండాల అనుసంధానం కోసం లింక్ రోడ్లకు అధిక ప్రాధాన్యత
### - నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ రోడ్ల పనులు చేయాలి
### రాష్ట్ర మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క)






ములుగు, నవంబర్ 19 (తీన్మార్ న్యూస్): ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేస్తున్నామని, మారుమూల ప్రాంతాల లోని చిన్న చిన్న తండల అనుసంధానం కోసం లింకు రోడ్లకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ -శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క అన్నారు. మంగళవారం ములుగు మండలంలో రెండు కోట్ల ఇరవై లక్షల రూపాయల నిధులతో నిర్మిస్తున్న జాకరం నుండి ఇంచేన్ చెరువు పల్లి వరకు బీటీ రోడ్డు,80 లక్షల రూపాయల నిధులతో నిర్మిస్తున్న వెంకటేశ్వర్ల పల్లె నుండి మాడా లక్ష్మారెడ్డిపల్లె బీటీ రోడ్డు,80 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న ఆర్ అండ్ బి రోడ్ నుంచి ఏసునగర్ బీటీ రోడ్డు, ఒక కోటి యిరవై లక్షల రూపాయల నిధులతో నిర్మిస్తున్న ఆర్ అండ్ బి రోడ్ నుంచి దేవనగర్ వయ యపలగడ్డ్ బీటీ రోడ్డు లను మంత్రి అనసూయ సీతక్క , జిల్లా గ్రంధాలయ చైర్మన్ బానోత్ రవిచందర్, జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్, లతో కలిసి నూతనంగా ఏర్పాటు చేసే రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని గ్రామాలకు రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేయడానికి పంచాయతీరాజ్ శాఖ ద్వారా 12 వేల కోట్ల రూపాయల నిధులు కేటాయించడం జరిగిందని, రాష్ట్ర ప్రభుత్వం లింకు రోడ్లపై అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ -శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. నూతనంగా చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులనునాణ్యతతో పూర్తి చేయాలని, నాసిరకంగా పనులు చేసే కాంట్రాక్టర్లు, అధికారులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి ఒక్కరూ రోడ్లకు ఇరువైపులా చెట్లను నాటాలని, చెట్లతోనే మానవ మనుగడ ముడిపడి ఉందని అన్నారు. మల్లంపల్లిలోని ఉమర్ ఖాన్ కు చెందిన భూములను గుర్తించి పేదలకు పంపిణీ చేస్తామని, ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని, రానున్న రోజులలో మిగిలిపోయిన హామీలను అమలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. సన్న వడ్లు పండించిన రైతులకు 500 రూపాయల బోనస్ అందిస్తున్నదని, రైతు పండించిన ప్రతి గింజలు కొనడమే కాకుండా రైతు భరోసా అమలు చేస్తామని సీతక్క అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ యస్ ఇ అజయ్ కుమార్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. అంతకుముందు జాతీయ రహదారి డివైడర్ మధ్యలో ఎవెన్యు ప్లాంటేషన్ మొక్కలను మంత్రి అనసూయ సీతక్క, ములుగు జిల్లా గ్రంథాలయ చైర్మెన్ బానోత్ రవి చందర్ కలెక్టర్ దివాకర్ టీఎస్ తో కలిసి నాటి నీరు పోశారు. ఈ జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్, జిల్లా సంక్షేమ అధికారి శిరీష ములుగు ఎంపిడిఓ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు



# అటవీశాఖ అధికారులతో ఎంపి,ఎంఎల్ఏ ల ప్రత్యేక భేటీ

### - సానుకూలంగా స్పందించిన అటవీ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ డోబ్రియల్






వనపర్తి, నవంబర్ 19 (తీన్మార్ న్యూస్): వనపర్తి నియోజకవర్గ పరిధిలో గతంలో చేపట్టిన పనులకు సంబంధించి పలు సమస్యల కారణంగా పెండింగ్లో ఉన్న పలు అభివృద్ధి పనులపై మంగళవారం ఎంపి మల్లు రవి, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సంబంధిత అటవీశాఖ అధికారులతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ మేరకు సమస్యల పరిష్కారానికి అటవీశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ డోబ్రియల్ సానుకూలంగా స్పందించినట్లు వారు పేర్కొన్నారు.

1.వనపర్తి నుంచి బైపాస్ రోడ్ రాజపేట తాండ వరకు (కొత్తకోట ఆత్మకూరు రోడ్డుకు అనుసంధానం)

2.వనపర్తి పాలకేంద్ర నుంచి అంజనగిరి వరకు బైపాస్ రోడ్డు (కొల్లాపూర్ రోడ్డుకు అనుసంధానం)

గాను సర్వేనెంబర్ 55,%జ% 56 నుంచి 17.139 "హెక్టార్లను" కేటాయిస్తూ రావాల్సిన ప్రభుత్వ అనుమతులపై.

3 స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటుకు సంబంధించి సర్వేనెంబర్ 86 నుంచి 12 ఎకరాల 8 గుంటలు అదేవిధంగా సర్వేనెంబర్ 25 నుంచి 12 గుంటల భూమిని సేకరణపై...

అదేవిధంగా అంజనిగిరి తాండకు బీటీ రోడ్డు కోసం సర్వేనెంబర్ 6 నుంచి 0.69 హెక్టార్ల సేకరణ గురించి చెరువు ముందరి తండా వయా పెద్దతండ నుంచి బుద్యా నాయక్ తండ వరకు సర్వే నెంబర్ 455 నుంచి 0.87హెక్టార్ల కేటాయింపు పై , కాన్ చెరువు కెనాల్ కోసం 45 సర్వే నెంబర్ నుంచి 2.13 గుంటల భూమిలిబి (500 ఎం టి ఎస్ కెనాల్ పొడవు) కేటాయింపు కోసం వనపర్తి మునిసిపాలిటీలోని 8వ వార్డు శ్రీనివాసపురంకు స్మశాన వాటిక కోసం సర్వేనెంబర్ 55లో 1ఎకరం భూమి సేకరణ కోసం ,హాకీ స్టేడియం నిర్మాణం కోసం సర్వే నెంబర్ 56 లో ఐదు ఎకరాలను కేటాయింపు సమస్యలపై వెంటనే ప్రభుత్వం అనుమతులు జారీ చేయాలని వారు కోరినట్లు పేర్కొన్నారు. వనపర్తి నియోజకవర్గ పరిధిలో చేపట్టే ఈ అభివృద్ధి పనులకు సంబంధించి త్వరలోనే పూర్తిస్థాయిలో అనుమతులు అందుతాయని అనుమతులు అందిన వెంటనే పనులు మొదలవుతాయని ఎంపి ఎమ్మెల్యే లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో వనపర్తి అటవి శాఖ జిల్లా అధికారి రామాంజనేయులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జన్మదిన వేడుకలు



ఆత్మకూర్, నవంబర్ 19 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఆత్మకూరు పట్టణ కేంద్రంలో ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా భారతదేశ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. వేడుకల్లో భాగంగా స్థానిక ప్రభుత్వ సివిల్ ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు.అనంతరం ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలవేసి వారి సేవలను స్మరించుకున్నారు. ఇందిరాగాంధీ ఆశయాలను కొనసాగించాలని ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ పిలుపునిచ్చింది. ఇట్టి కార్యక్రమంలో ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాయచూరు పరమేష్, పట్టణ అధ్యక్షులు నల్గొండ శ్రీనివాసులు, మక్తల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తులసిరాజ్ యాదవ్, ఆత్మకూరు మండలం మాజీ మండల అధ్యక్షులు రహమతుల, నాయకులు మొగిలి గంగాధర్ గౌడ్,జూరాల మహమూద్,గణేష్ ముదిరాజ్, ఈర్లదిన్నె శ్రీనివాసులు, మని వర్ధన్ రెడ్డి, అక్షర నాగేశ్వర్, కుర్షిత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చలికాలం తీసుకోవలసిన జాగ్రత్తలు

ములుగు జిల్లా, నవంబర్ 19 (తీన్మార్ న్యూస్): జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ములుగు డాక్టర్ గోపాలరావు ప్రజలకు పత్రికా ముఖంగా తెలియజేయునది, చలికాలం తీసుకోవలసిన జాగ్రత్తల పైన ఈ క్రింది విధముగా తగు సూచనలు తెలిపినారు. పెరుగుతున్న చలి తీవ్రత వలన వృద్ధులు చిన్నపిల్లల విషయములో తగు జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరం ఉన్నదని తెలిపినారు. చలి తీవ్రత క్రమంగా పెరగడం, ఉష్ణోగ్రతలు పడిపోవడం వలన, అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది ముఖ్యంగా జలుబు, దగ్గు, జ్వరము, శ్వాస సంబంధిత సమస్యలు ఏర్పడే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది.ఈ నేపథ్యంలో వృద్ధులు చిన్నారులు ఆరోగ్య విషయంలో తగు జాగ్రత్తలు పాటించాలి. దగ్గు, ముక్కు కారడము, శాస సంబంధిత సమస్యలు, గొంతు నొప్పి, తుమ్ములు వస్తాయి చిన్నారుల ఊపిరితిత్తులలో ఇన్ఫెక్షన్ వల్ల ఏర్పడే నిమోనియా బారినపడి వైరస్, బ్యాక్టీరియా, ఫంగస్ ,ప్రోటో జోనల్ వల్ల శ్వాస సమస్యలు ఏర్పడే అవకాశం ఎక్కువగా ఉంటుంది. గాలి ద్వారా సూక్ష్మజీవులు శరీరంలో ప్రవేశించి తెలరక్త కణాలను, నిర్వీర్యం చేయడం తో రోగనిరోధక శక్తి తగ్గుతుంది అని తెలిపినారు. పిల్లలు వృద్ధులు శ్వాసకోశ సంబంధిత వ్యాధికి గురి అయి ఇబ్బందులు పడే అవకాశం ఎక్కువగా ఉంటుంది చిన్నపిల్లలకు షెటర్స్, చెవులకు టోపీ, కాళ్లు చేతులకు, గ్లౌస్, సాక్స్ వేయాలి, నెల వయసు గల చిన్నారులను తల్లి పొత్తికడుపులో పెట్టుకోవాలి, ఉదయంపూట ఎండలో కాసేపు ఉంచాలి, చిన్నారులతో ఉదయము మరియు రాత్రి ప్రయాణాలు చేయవద్దు పిల్లల కు అవసరమైన టీకాలు ఇప్పించాలి, ముఖ్యంగా అస్తమ వ్యాధి ఉన్న వారు చలిగాలిలో గల తేమకు గురి కాకుండా జాగ్రత్తపడాలి. రాత్రి వేళలో చల్లగాలి రాకుండా ఇంట్లో కిటికీలు తలుపులు మూసివేసి వెచ్చ దనం కోసం వేడినిచ్చే ఎక్కువ వోల్టేజ్ బల్బులను వేసుకోవాలి. ప్రజలంతా ఈ జాగ్రత్తలు పాటించి తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలని తెలిపినారు.

# జంగాలపల్లిలో దెయ్యం భయం

వరంగల్: అది ప్రశాంతమైన గ్రామం. చుట్టూ పచ్చని చెట్లు, పంట పొలాలతో ఆహ్లాదకరంగా ఉంటుంది. ఏం జరిగిందో ఏమో.. అలాంటి గ్రామంలో కేవలం 2 నెలల్లోనే 20 మంది చనిపోయారు. దీంతో ఆ గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు. చదువుతుంటే ఖలేజా సినిమాలోని పాలి గ్రామం గుర్తుకు వస్తోంది కదా. అటూ ఇటూగా అలాంటి సన్నివేశమే తెలంగాణలోనూ చోటు చేసుకుంటున్నది. తెలంగాణ రాష్ట్రంలోని ములుగు జిల్లాలోని జంగాలపల్లిలో ఇటీవల 20 మంది చనిపోయారు. వారి వయసు మొత్తం 30 నుంచి 50 సంవత్సరాల మధ్యలో ఉంటుంది. దసరా నుంచి ఇప్పటివరకు ఆ గ్రామంలో 20 మంది చనిపోయారు. ఉన్నట్టుండి అనారోగ్యానికి గురి కావడం ? ఆ తర్వాత ఎన్ని ఆసుపత్రులలో చూపించినా నయం కాకపోవడం.. ఆ తర్వాత వారు చనిపోవడం వంటి సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి. దీంతో ఆ గ్రామస్తులు భయపడిపోతున్నారు. దయ్యం వల్లే ఇదంతా జరుగుతోందని వణికిపోతున్నారు. గ్రామంలో వరుసగా 20 మంది చనిపోవడంతో గ్రామ దేవతలకు శాంతి పూజలు చేస్తున్నారు. ఇటీవల ఓ వ్యక్తి వచ్చి గ్రామంలో బొడ్రాయి వాస్తుకు విరుద్ధంగా ఉందని.. గ్రామంలో ప్రతి ఒక్కరు పసుపు కుంకుమ బొడ్రాయి నాభి శిల వద్ద చల్లి.. బిందెడు చొప్పున నీరు ఆరబోయాలని సూచించారు . ఆయన చెప్పినట్టుగానే గ్రామస్తులు చేశారు. అయినప్పటికీ ఉపయోగం లేకుండా పోతోంది. తమను ఎవరూ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ములుగు జిల్లా జంగాలపల్లి గ్రామానికి దెయ్యం భయం పట్టుకుంది. దీంతో గ్రామస్తులు వణికిపోతున్నారు. జంగాలపల్లిలో వరుసగా మరణాలు సంభవిస్తున్నాయి. దీంతో గ్రామానికి కీడు సోక?ందని గ్రామస్తులు చెబుతున్నారు. కేవలం 2 నెలల కాలంలో 20 మంది వరకు మరణించారని అంటున్నారు. చనిపోయిన వారంతా దెయ్యానికి బలయ్యారు నమ్ముతున్నారు. గ్రామానికి కీడు సోకిందని.. కీడు నివారణకు గ్రామ దేవతలకు, బొడ్రాయికి పూజలు చేయాలని చర్చించుకుంటున్నారు. ఇక్కడే ఉంటే మరణం తప్పదని భావిస్తున్న కొంతమంది ఊరి నుంచి విడిచివెళ్తున్నారు. ఇలా ఊరి విడిచి వెళ్తున్న వారిలో విద్యావంతులు కూడా ఉన్నారు. గ్రామం నుంచి ఎవరు ఆసుపత్రికి వెళ్లినా.. శవంగానే తిరిగి వస్తున్నారని ఆ ఊరి ప్రజలు చెబుతున్నారు. గతనెల రెండో వారం నుంచి ఇప్పటి వరకు గ్రామానికి చెందిన 20 మంది చనిపోయారని.. అక్కడి ప్రజలు చెబుతున్నారు. అందరూ జ్వరం బారిన పడి ప్రాణాలు వదిలేశారని అంటున్నారు. నాలుగైదు రోజులకు ఒకరు గ్రామంలో మృతి చెందుతున్నారని, ఏ క్షణంలో ఎవరి మరణ వార్త వినాల్సి వస్తుందోనని ఆందోళనకు గురవుతున్నారు. ఇంత జరుగుతున్నా తమ గ్రామానికి ఎవరూ రావడం లేదని ప్రజలు చెబుతున్నారు. 20 మంది చనిపోయినా మంత్రి సీతక్క ఇప్పటివరకు రాలేదని అంటున్నారు. అటు అధికారులు కూడా ఈ గ్రామంవైపు కన్నెత్తి చూడటం లేదని చెబుతున్నారు. జ్వరాలకు కారణం ఏంటనే దానిపై ఎవరూ దృష్టిపెట్టడం లేదని.. అందుకే ఊరి విడిచి వెళ్లిపోతున్నట్టు చెబుతున్నారు. గ్రామంలో హెల్త్ క్యాంపు పెట్టి.. రక్త నమూనాలు సేకరించి జ్వరాలకు కారణం ఏంటో చెప్పాలని ములుగు జిల్లా ప్రజలు కోరుతున్నారు. లేకపోతే మూఢ నమ్మకాలతో జంగాలపల్లి గ్రామం ఖాళీ అయ్యే ప్రమాదం ఉందని అంటున్నారు. ప్రజల్లో ఉన్న మూఢనమ్మకాలను తొలగించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్పష్టం చేస్తున్నారు.

# బీఆర్ఎస్ కార్యకర్త భద్రయ్య కుటుంబానికి అండగా ఉంటాం

**మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్**



తాడ్వాయి, నవంబర్ 19 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని నార్లాపూర్ గ్రామంలో సీనియర్ బిఆర్ఎస్ కార్యకర్త ఎనగంటి భద్రయ్య అనారోగ్యం కారణాలవల్ల చనిపోవడం జరిగింది. బిఆర్ఎస్ అంటే ముందుండే కార్యకర్త కార్యకర్తలందరిని కలుపుకొని బిఆర్ఎస్ పార్టీకి బ్రహ్మాండమైన పని చేసిన వ్యక్తి బిఆర్ఎస్ అంటే నేనున్నా అని ముందుకు నడిచే భద్రయ్య ఇవాళ లేకపోవడం శోచనీయంగా భావిస్తున్న మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ మంగళవారం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియపరచి వారి కుటుంబాన్ని అందరికీ బిఆర్ఎస్ మేమందరం మీ అండగా ఉండమని మీ కొడుకు లేని లోటును తీర్చలేము కానీ మీ వెంబడి ఉండి మిమ్మలను మేము కాపాడుకుంటామని వారి కుటుంబాన్ని ధైర్యం చెప్పి ప్రగాఢ సానుభూతిని తెలియపరచడం జరిగింది. వారితోపాటు మండల పార్టీ అధ్యక్షుడు దండుగుల మల్లయ్య, సీనియర్ నాయకుడు కాక లింగయ్య, జేడి బాబు, భాస్కర్, గజ్జల రాంబాబు, వల్లెపు సారయ్య, సహోదర్ రపగిడిపల్లి అశోక్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఇన్స్పైర్ మనక్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, నవంబర్ 19 (తీన్మార్ న్యూస్): జిల్లాస్థాయి ఇన్స్పైర్ మనక్ 20 23 ను స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ప్రారంభించారు. విద్యార్థుల కోసం కేంద్ర ప్రభుత్వ%శీ% నిర్వహిస్తున్న ఇన్స్పైర్ మనక్ ప్రతి సంవత్సరం ఆన్లైన్ ద్వారా విద్యార్థుల నుండి నమోదును సేకరించి వారు తెచ్చిన ప్రాజెక్టుల నుండి జిల్లాకు ఎంపికైన వాటికి ఒక్కో విద్యార్థికి పదివేల చొప్పున ఆర్థిక సహకారాన్ని అందిస్తుంది ఆ సహకారంతో విద్యార్థులు ప్రాజెక్ట్ ను తయారు చేసి జిల్లా స్థాయిలో ప్రదర్శిస్తారు. ఈ ప్రదర్శన అన్నపురెడ్డిపల్లి లోని ప్రాథమిక పాఠశాలలో నేడు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ప్రారంభించి మాట్లాడారు గతం కన్నా మెరుగైన ప్రాజెక్టులు ఇక్కడకు విద్యార్థులు తీసుకువచ్చారని వీటి నుండి రాష్ట్రస్థాయికి కేంద్ర స్థాయికి ఎంపిక కావాలని శాస్త్రీయ జ్ఞానాన్ని పెంపొందించుకోవడం ద్వారానే మనం అభివృద్ధి చెందగలుగుతామని ఆయన అన్నారు. డీఈవో వెంకటేశ్వర చారి మాట్లాడుతూ ప్రతిభ కనబరిచిన ప్రాజెక్టుల నుండి ఎనిమిది ప్రాజెక్టులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేస్తామని అక్కడి నుండి కేంద్ర స్థాయికి ఎంపిక అవుతాయని, కేంద్రంలో ఎంపికైన ప్రాజెక్టులకు అభివృద్ధి పరచుకునేందుకు లక్ష రూపాయలను కేంద్ర ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. సమాజానికి ఉపయోగపడే ఇన్నోవేషన్స్ ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పరిశీలకులు సుకృత్, న్యాయ నిర్ణేతలు మాధవి, జగన్మోహన రాజు, ప్రిన్సిపాల్ బురాన్, ఎంఈఓ లు లక్ష్మీ, ఆనంద కుమార్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులకు సెమినార్ 18వ తేదీ నుండి జరుగుతున్న జిల్లా వైజ్ఞానిక ప్రదర్శనలో భాగంగా ప్రదర్శనలు తీసుకొచ్చిన విద్యార్థుల కోసం వికసిత భారత్ అనే అంశంపై సదస్సునిర్వహించారు. ఈ సదస్సులో పాల్గొన్నవిద్యార్థుల నుండి ప్రథమ,ద్వితీయ,తృతీయ స్థాయిలను ఎంపిక చేసి వారికి బహుమతులను పంపిణీ చేశారు ప్రాజెక్టులు తెచ్చిన విద్యార్థులు తమ ప్రాజెక్టుల పై ప్రసంగించారు ఈ సదస్సు ద్వారా ప్రతీ విద్యార్థి కొత్త విషయాన్ని నేర్చుకుంటాడని తద్వారా వారి పాఠశాలలోని ప్రతి విద్యార్థికి ఈ విషయాన్ని చేరవేస్తారని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు.

మానవ మనుగడకు మూలం శాస్త్రీయత అంశంపై అతిథులతో సంతకాల సేకరణ చేశారు సాయంత్రం అధికారులు విద్యార్థులతో క్యాంప్ ఫైర్ ని నిర్వహిస్తున్నామని అన్నారు

# గిరిజనులే లక్ష్యంగా బీఆర్ఎస్ లగచర్ల

మహబూబ్ నగర్: లగచర్ల ఘటనతో గిరిజన వర్గాలతో మమేకం అయ్యేలా ప్లాన్ అమలు చేస్తోందని తెలుస్తోంది. బాధితులకు అండగా ఉండేలా గులాబీ పార్టీ కార్యాచరణను అమలు చేస్తుందని టాక్ వినిపిస్తోంది. దాదాపు ఏడాది క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గిరిజనులు గులాబీ పార్టీపై ఆగ్రహంతో వ్యవహరించారు. గిరిజన ప్రభావం ఎక్కువగా ఉండే అసెంబ్లీ నియోజకవర్గాల్లో గులాబీ పార్టీ అభ్యర్థులు ఎక్కడా గెలవలేదు. పార్లమెంటు ఎన్నికల్లోనూ దాదాపు ఇదే పరిస్థితి. గిరిజన ప్రాంతాల్లో బీఆర్ఎస్ పార్టీకి పెద్దగా మద్దతు లభించలేదు. రెండు విడతలుగా అధికారంలో ఉన్న బీఆర్ఎస్.. తండాలను గ్రామ పంచాయితీలుగా గుర్తించి గిరిజన వర్గాలకు చేరువయ్యామని భావించింది. కానీ, ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తితో లంబాడీ సామాజికవర్గంలో మెజార్టీ గిరిజనులు కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపారని ఫలితాలను విశ్లేషించిన బీఆర్ఎస్ పార్టీ అంచనాకు వచ్చింది. కొత్త ప్రభుత్వ ఏర్పడిన సరిగ్గా ఏడాదిలోపే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గంలో గిరిజనుల భూసేకరణపై రగడ చోటు చేసుకోవడంతో దీన్ని తమకు అనుకూలంగా మలుచుకునేలా బీఆర్ఎస్ పావులు కదుపుతోంది. ఫార్మా కంపెనీ ఏర్పాటు కోసం భూసేకరణ చేయడాన్ని బీఆర్ఎస్ ముందు నుంచి తప్పు పడుతూ వస్తోంది. నగర శివారులో ముచ్చర్ల ప్రాంతంలో ఫార్మా సిటీ ఏర్పాటు చేసేందుకు తమ ప్రభుత్వం భూసేకరణ జరిపినా.. ప్రస్తుత కాంగ్రెస్ సర్కార్ ఫార్మా విలేజ్ ల పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా క్లస్టర్లను ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకోవడం సమంజసం కాదంటోంది బీఆర్ఎస్. ఈ పరిస్థితుల్లో ముఖ్యమంత్రి రేవంత్ ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజక వర్గంలో భూసేకరణ అంశం తీవ్ర వివాదంగా మారింది. భూసేకరణ కోసం వెళ్లిన అధికారులపై దాడి జరిగింది. దీంతో రాష్ట్ర రాజకీయం ఇప్పుడీ అంశం చుట్టూ తిరుగుతోంది. ఈ ఘటన బీఆర్ఎస్ నేతల కుట్రలతోనే జరిగిందని కాంగ్రెస్ ఆరోపించగా.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏకపక్షంగా వ్యవహరించడంతోనే ప్రజలు తిరుగుబాటు చేశారని బీఆర్ఎస్ నేతలు ఎదురుదాడికి దిగారు. కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని.. అధికారులపై దాడి ఘటనలో ప్రధాన సూత్రధారుడిగా గుర్తించిన పోలీసులు ఇప్పటికే రిమాండ్ చేశారు. ఇక, ఈ అంశాన్ని గులాబీ పార్టీ కూడా సీరియస్ గా తీసుకుంది. ఈ వ్యవహారం పై జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్ కు ఫిర్యాదు చేస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇప్పటికే స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డిపై పోరాటం చేసేందుకు ఇదొక అస్త్రంగా గులాబీ పార్టీ భావిస్తోంది.

# ఆయుష్మాన్ ఆరోగ్య మందిరమును తనిఖీ చేసిన జిల్లా వైద్య అధికారి



మహబూబాబాద్ జిల్లా, నవంబర్ 19 (తీన్మార్ న్యూస్): మంగళవారం నెల్లికుదురు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆలేరు గ్రామ ఆయుష్మాన్ ఆరోగ్య మందిరమును జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మురళీధర్ ఆకస్మికంగా సందర్శించి అక్కడ అందుతున్న వైద్య సేవలను పరిశీలించి సిబ్బందికి తగిన సూచనలు అందజేయడమే కాకుండా ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలో వేచి ఉన్న రోగులను పరీక్షించి వారికి మందులను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన విధంగా ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలోని అన్ని ఆరోగ్య కార్యక్రమాలను ఆన్లైన్ పోర్టల్ లో నమోదు చేయాలని, ఆబా కార్డులను 100% పూర్తి చేయాలని, గర్భిణీ స్త్రీలను 12 వారాల లోపే నమోదు చేసుకొని వారి యొక్క మొదటి రెండు పరీక్షలను ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి చేత, మూడవ నాలుగవ పరీక్షలను గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లోని గైనకాలజిస్టుచేత పరీక్షలకు తీసుకువెళ్లాలని ఆశా కార్యకర్తలకు సూచించారు. ఇట్టి కార్యక్రమంలో ఇంచార్జ్ డిపిహెచ్ఎన్ఓ మంగమ్మ, ఆలేరు ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం సిబ్బంది పాల్గొన్నారు.

# వంట కార్మికుల వేతనాలు పెంచాలి

**పెండింగ్ బిల్లులను చెల్లించాలి**

**ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సుతారి రాములు**

జగిత్యాల: పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వండే కార్మికులకు వేతనాలు పెంచడమే కాకుండా, పెండింగ్ బిల్లులు చెల్లించాలని ఏ ఐ టీ యూ సి జగిత్యాల జిల్లా అధ్యక్షులు సుతారి రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జగిత్యాల జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో మధ్యాహ్న భోజన పథకం కింద వంట చేసే కార్మికులకు గత ఆరు మాసాలుగా మెస్సు కోడిగుడ్లు, వేతనాల బిల్లులు రాకపోవడంతో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టి డీఈఓ జగన్మోహన్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సుతారి రాములు మాట్లాడుతూ సెంటర్ లైజర్ కిచెన్ విధానం ద్వారా పాఠశాల వంట కార్యక్రమాన్ని ప్రైవేటు సంస్థలకు అప్పగించే విధానాన్ని విరమించుకోవాలన్నారు. వంటలు చేయడానికి ఎవరు రాని రోజులలో ధైర్యం చేసి వంట కార్మికులుగా గత 22 సంవత్సరాలు వంటలు చేస్తూ జీవిస్తున్నాం వారి సర్వీసు దృష్ట్యా రాష్ట్రంలో ఎవరిని తొలగించకుండా జీవో తీసి వంటకారులకు న్యాయం చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో మ్యానిఫెస్టోలో పెట్టిన పదివేల వేతనం చెల్లించే విధంగా జీవో తీసి కార్మికులకు అమలు చేయాలని రాములు డిమాండ్ చేశారు. కోడిగుడ్ల ధరలు మార్కెట్లో విపరీతంగా పెరిగిపోయినందున ప్రభుత్వం ఇచ్చే ఐదు రూపాయలు సరిపోనందున ప్రభుత్వమే సరాపర చేయాలని ఆయన కోరారు. ప్రస్తుతం ఇస్తున్న మెన్ చార్జీలు పెరుగుతున్న ధరలు అనుకూలంగా 25 రూపాయలు పెంచాలని, అలాగే గ్యాస్ వంట సరుకులు మొత్తం ప్రభుత్వమే సరాపర చేసే విధంగా ప్రయత్నం చేయాలన్నారు. 9, 10 తరగతి బడ్జెట్ కూడా పీఎంఎఫ్ఎస్ ద్వారా ఇచ్చిన విధంగా చెల్లించాలని డిమాండ్ చేశారు. సమస్యలన్నీ వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వ అధికారులతో పాటు పార్లమెంటు, శాసనసభ్యులకు వినతి పత్రాలిస్తామని, అప్పటికీ ప్రభుత్వం స్పందించకుంటే జనవరి నుండి నిరవధిక సమ్మెకు వెళ్లవలసి వస్తుందని దానికి ప్రభుత్వమే బాధ్యత వహించవలసి వస్తుందని రాములు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ముక్రం, జిల్లా నేతలు మునుగోరి హనుమంతు, శారద, రాజమణి, పద్మ, భాగ్యలక్ష్మి, చొప్పరి గంగాధర్, గంగు లక్ష్మి, సబియా బేగం, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గులతో వాకిళ్లకు అందం - చదువుతో జీవితాలు మధురం






భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, నవంబర్ 19 (తీన్మార్ న్యూస్): అందమైన ముగ్గుల హరివిల్లులతో వాకిళ్లు అందంగా మారతాయని, చక్కగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరితే జీవితాలు సుమసురంగా తయారవుతాయని అన్నారు. 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం పలు పాఠశాలలకు చెందిన విద్యార్థినిలకు ముగ్గుల పోటీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథ పాలకురాలు మాట్లాడుతూ దుమ్ము కొట్టుకుపోయిన వాకిళ్లు సైతం రంగురంగుల ముగ్గులతో ముస్తాబు చేస్తే చూడముచ్చటగా ఉంటాయని ఏ స్థితిలోని వారైనా కష్టపడి చదివితే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని చెప్పారు. గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా పిల్లల్లో సృజనాత్మక శక్తిని వెలికి తీసేందుకు పలు రకాల కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని, ప్రతిభకు పదును పెట్టి వెన్నుతట్టి ప్రోత్సహిస్తే కొత్త కొత్త ఆలోచనలు ఆవిష్కృతమవుతాయని చెప్పుకొచ్చారు. విద్యార్థులు అవకాశాలను అందిపుచ్చుకొని పైకి రావాలని దేనినైనా శోధించి సాధిస్తే ఆ సంతృప్తి వేరుగా ఉంటుందని అన్నారు. అబ్దుల్ కలాం అన్నట్లు గొప్ప గొప్ప కలలుకని వాటిని సాకారం చేసుకున్న నాడు జాతి గర్వించే బిడ్డలుగా తీర్చిదిద్దబడతామని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకురాలు జీ మణి మృదుల వివిధ గ్రంథపాలకులు మధు బాబు నాగన్న వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు ప్రసన్న, సరోజినీ, రవి మరియుఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాఠకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# రేషన్ కార్డులో మార్పులకు అవకాశం

హైదరాబాద్: తెలంగాణ సర్కార్ రేషన్ కార్డు వివరాల మార్పు చేర్పులపై కీలక నిర్ణయం తీసుకుంది. కుటుంబ సభ్యుల్లో కొత్త వారి పేర్లు జోడించడం, మరణించిన వృద్ధుల పేర్లు తొలగించడం... మార్పులకు మీ-సేవా కేంద్రాల్లో అవకాశం కల్పించారు. తెలంగాణలో గత పదేళ్లుగా కొత్త రేషన్ కార్డులు జారీ కాలేదు. దీంతో రేషన్ కార్డుల్లో మార్పుచేర్పులకు అవకాశం లేకపోయింది. కుటుంబాల్లో వృద్ధుల మరణాలు, పెళ్లిల్లు, పిల్లలు జన్మించడం ఇలా ఎన్నో మార్పులు జరిగాయి. ఇలాంటి సందర్భాల్లో కొత్త పేర్లు చేర్చేందుకు, అవసరంలేని పేర్లు తొలగించేందుకు ఇన్నిరోజులు ఎలాంటి అవకాశం లేకపోయింది. రేషన్ కార్డుల్లో మార్పు చేర్పులకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం అవకాశం కల్పించింది. రేషన్ కార్డుదారులు తమ వివరాలు మార్చుకునేందుకు మీ-సేవా కేంద్రానికి వెళ్లాల్సి ఉంటుంది. మీ దగ్గర్లోని మీ-సేవా కేంద్రానికి వెళ్లి.. ఎవరి వివరాలు జోడించాలో, మార్పు చేయాలో వారికి సంబంధించిన గుర్తింపుకార్డులు, అవసరమైన పత్రాలు, ఫొటో తీసుకుని మీ సేవా కేంద్రానికి వెళ్లాలి. రేషన్ కార్డులో భార్య పేరును యాడ్ చేయాలనుకుంటే.. ఆమె ఫొటో, గుర్తింపు కార్డుతో పాటు మ్యారేజ్ సర్టిఫికెట్ తీసుకుని మీ-సేవా కేంద్రాన్ని సంప్రదించాలి. పిల్లల పేర్లు చేర్చాలనుకున్నా, ఆ పిల్లల గుర్తింపు కార్డులు, ఫొటోలతో పాటు బర్త్ సర్టిఫికెట్లు కావాలి. రేషన్ కార్డుల్లో మార్పుచేర్పులకు సంబంధించి...అవసరమైన పత్రాలు ఆపరేటర్లు స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తారు. మీ-సేవా కేంద్రాల ద్వారా అప్ లోడ్ చేసిన మీ వివరాలు పౌర సరఫరాల శాఖకు చేరుతాయి. ఈ వివరాలను అధికారులు పరిశీలించి మార్పులను ఆమోదిస్తారు. ఈ ప్రక్రియకు సుమారు 7 పని దినాలు పట్టే అవకాశం ఉంది. మీ-సేవా కేంద్రం వద్ద ఇచ్చే అప్లికేషన్ నెంబర్ ద్వారా మీ రేషన్ కార్డు స్టేటస్ ను సివిల్ సప్లైస్ అధికారిక వెబ్‌సైట్ లో చెక్ చేసుకోవచ్చు. రేషన్ కార్డులో మార్పులు జరిగితే మీ మొబైల్‌కి సందేశం వస్తుంది. ఒకవేళ మెసేజ్ రాకపోయినా ఆహార భద్రతా కార్డులో వివరాలు అప్డేట్ అవుతాయి. మీ-సేవా కేంద్రాల్లో ఆహార భద్రతా కార్డును ప్రింట్ తీసుకోవచ్చు. తెలంగాణలో రేషన్ కార్డులకు పెద్ద ఎత్తున డిమాండ్ ఉంది. రేషన్ కార్డుల్లో పేర్లను చేర్చాలని కోరుతూ ఇప్పటికే లక్షలాది కుటుంబాలు మీ సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకున్నాయి. రాష్ట్రంలో లక్షల కుటుంబాలు మీసేవా కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకున్నాయి. వినియోగంలో ఉన్న రేషన్ కార్డుల్లో కొత్త సభ్యులను చేర్చడానికి ప్రభుత్వం అనుమతించకపోవడంతో అవన్నీ పెండింగ్‌లోనే ఉన్నాయి. తెలంగాణలో అన్ని జిల్లాల్లో కలిపి దాదాపు 11.08 లక్షల దరఖా స్తులు పెండింగ్‌లో ఉన్నాయని పౌరసరఫరాల శాఖ లెక్కలు చెబుతున్నాయి. పాత దరఖాస్తులను పరిష్కరిస్తే ప్రతి నెల దాదాపు 9,890 టన్నుల బియ్యం అదనంగా కొనుగోలు చేయాల్సి ఉంటుంది. దీని కోసం ప్రతి నెల రూ.37.40 కోట్ల భారం పడుతుంది. ప్రతి ఇంటికి డిజిటల్ ఫ్యామిలీ కార్డులను జారీ చేసి రేషన్ కార్డుల్లో ఉన్న సమాచారాన్ని వాటితో అనుసంధానించాలని యోచిసక్తున్నారు. దీని కోసం పూర్తి స్థాయిలో సాఫ్ట్‌వేర్ సిద్ధం చేస్తున్నారు. డిజిటల్ కార్డు ద్వారా రేషన్ దుకాణాల్లో ప్రతి ఇంటికి ఎంత సరుకులకు అర్హత ఉందో తెలుసుకునే అవకాశం ఉంటుందని చెబుతున్నారు. కార్డులను క్రమబద్ధీకరణ పూర్తైన తర్వాత కొత్త కార్డుల జారీ ప్రక్రియ చేపట్టనున్నారు.

# యువత మత్తుకు బానిస కావద్దు

**ర్యాగింగ్ నిర్మూలన అంశంపై అవగాహన**

**సర్కిల్ ఇన్స్పెక్టర్ శివకుమార్ ఎస్ఐ నరేందర్**



ఆత్మకూరు, నవంబర్ 19 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఆత్మకూరు పట్టణ కేంద్రంలోని వికాస్ జూనియర్ కళాశాలలో ఆత్మకూర్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులకు ర్యాగింగ్ నిర్మూలన అంశంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ శివకుమార్ మాట్లాడుతూ ఎవరైనా తమ తోటి విద్యార్థులను జూనియర్లను ర్యాగింగ్ పేరుతో అవమానాలకు గురిచేసిన ఎడల లేదా దాడులు చేసిన నిర్బంధాలు చేసిన విద్యార్థులను ఆత్మహత్యకు పాల్పడేలా చేసిన అట్టి వారిపై తెలంగాణ ర్యాగింగ్ ప్రొహిబిషన్ యాక్ట్ 1997 ప్రకారం చట్టరీతే కఠిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు. కావున యువత మద్యానికి బానిస కావద్దని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు కళాశాల అధ్యాపక బృందం పోలీస్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రికార్డు స్థాయిలో వరి ఉత్పత్తి

కరీంనగర్: తెలంగాణ రాష్ట్ర చరిత్రలోనే అత్యధికంగా ఈ ఏడాది 1.53 కోట్ల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ఉత్పత్తి అయింది. కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి నీరు లేకపోయినా రాష్ట్రంలో ఈ ఏడాది రికార్డు స్థాయిలో వరి ధాన్యం ఉత్పత్తి అయిందని తేలింది. కాళేశ్వరం ప్రాజెక్టు కట్టడం వల్లనే రాష్ట్రంలో వరి ఉత్పత్తి పెరిగిందని ప్రచారం చేసిన బీఆర్ఎస్ నేతలు ఇప్పుడేం సమాధానం చెబుతారన్నది ప్రశ్న. గతంలో కోటి 46 లక్షల టన్నుల ధాన్యం దిగుబడి రాగా ఈ ఏడాది 66.77 లక్షల ఎకరాల్లో కోటి 53 లక్షల టన్నుల ధాన్యం దిగుబడితో అసలు కాళేశ్వరానికి, వరి ఉత్పత్తికి సంబంధమే లేదన్నది తెలంగాణ ప్రజలు, రైతులకు క్లారిటీ వచ్చింది. సో పంజాబ్, హర్యానా రాష్ట్రాలను దాటేసి మరీ ఉత్పత్తి సాధిస్తోంది తెలంగాణ. ధాన్యం దిగుబడిలో దేశంలోనే నెంబర్ వన్ గా ఎదిగింది.రైతులు శ్రమజీవులు. ఏదైనా అనుకుంటే లక్ష్యాన్ని సాధిస్తారు. వరి వేస్తే ఉరే.. సన్నాలు వస్తే అంతే సంగతి అని బెదిరించడం కాదు.. ఎలా చేస్తే బాగుంటుందో విడమరిచి చెబితే రికార్డులు వారంతట వారే సృష్టిస్తారనడానికి ఈ ఏడాది ధాన్యం ఉత్పత్తే నిదర్శనం. సన్న రకాల సాగు 25 లక్షల ఎకరాల నుంచి 40లక్షలకు పెరగడానికి ప్రభుత్వ చర్యలే కారణం. అలాగే దొడ్డు రకం వరి సాగు 41 లక్షల నుంచి 21 లక్షల ఎకరాలకు తగ్గిపోయింది. ప్రభుత్వం సన్నాలకు బోనస్ ప్రకటించడమే కాదు బోనస్ కోసం ఇప్పటికే 33 కోట్ల రూపాయలు విడుదల కూడా చేశారు.అటు ఎఫ్సీఐ కూడా పారాబాయిల్డ్ రైస్ కొనబోమని తేల్చేసింది. సో ఈ పరిస్థితుల్లో రైతులు దొడ్డు బియ్యం పండించినా పెద్దగా ఉపయోగం ఉండదన్న ఉద్దేశంతో సన్నాలకు బోనస్ ప్రకటించి ఆ దిశగా రైతులను మళ్లించింది. దిగుబడులు తక్కువగా ఉన్నా.. తెగుళ్ల బెడద ఉన్నా సన్నాలే పండించారు రైతు. కారణం దొడ్డు బియ్యానికి పెద్దగా డిమాండ్ లేకపోవడమే. దాన్ని రైతులకు అర్థమయ్యేలా వివరించడంలో రేవంత్ సర్కారు సక్సెస్ అయింది. నమ్మకం కలిగించడం అంటే ఇదీ. గతంలో కేసీఆర్ మాత్రం వరి వేస్తే ఉరే అన్నారు. సన్నాలు వేస్తేనే కొంటామన్నారు. రైతులను ఒప్పించడం ఇలానా అన్న ప్రశ్నలు అప్పట్లో వచ్చాయి.ఇక ధాన్యం కొనుగోళ్లపైనా గత సర్కార్ హయాంలో చాలా గొప్పలు చెప్పుకున్నారు. కరోనా టైంలో అయితే దేశంలోనే ఎక్కడా లేనివిధంగా కొన్నామన్నారు. ఇప్పుడు ప్రభుత్వం కొంటున్నా సరే.. ఏమీ లేదు అంతా తుస్సే అని ప్రచారం చేస్తుండడంపై మంత్రులు ఫైర్ అవుతున్నారు. గత ఏడాది ఈ టైంలో 9.35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తే.. ఈ ఏడాది 9.58 లక్షలు మెట్రిక్ టన్నులు కొనుగోలు జరిగింది కూడా. సో మ్యాటర్ ఏంటంటే.. కిలో బియ్యం ఉత్పత్తికి 5000 లీటర్ల నీరు అవసరం. మరి ఈ నీళ్లు ఎక్కడి నుంచి వచ్చాయి? అన్నిటినీ మందు కాళేశ్వరమే అని చెప్పుకున్నారు కదా.. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల లేకపోయినా, రిజర్వాయర్లను నింపకపోయినా.. ఎలా పండిందన్న పాయింట్ తో బీఆర్ఎస్ కు కౌంటర్ వేస్తున్నారు మంత్రులు.గతంలో వరి ఎక్కడ పండినా అది కాళేశ్వరం ఘనతే అని చెప్పుకున్న బీఆర్ఎస్ నేతలు.. ఇప్పుడు పండిన రికార్డు ధాన్యం ఉత్పత్తికి ఇచ్చే జవాబు ఏంటన్న ప్రశ్నలు వస్తున్నాయి. కిలో బియ్యం ఉత్పత్తికి 5 వేల లీటర్ల నీరు అవసరం. ఇవన్నీ ఎక్కడి నుంచి వచ్చాయి? రిజర్వాయర్ గేట్లు ఎత్తేసే ఉన్నాయి. ఎత్తిపోతలు జరగలేదు. అయినా మ్యాజిక్ ఎలా జరిగింది? ఇన్నాళ్లూ కాళేశ్వరం పేరు చెప్పి మభ్యపెట్టారా అన్న ప్రశ్నలు తెరపైకి వస్తున్నాయి.గత ప్రభుత్వ హయాంలో మాటకు ముందు కాళేశ్వరం. మాటకు వెనుక కాళేశ్వరం అన్నట్లుగా పరిస్థితి ఉండేది. కాళేశ్వరం వల్లే కోటి ఎకరాల్లో సాగంటూ డబ్బా కొట్టుకున్న పరిస్థితి. నిజానికి కోటి ఎకరాలకు నీరు చేరదని, ఇవ్వడం అసాధ్యమని కేసీఆర్ సహా అందరికీ తెలుసు. కానీ రైతులను మభ్యపెట్టొచ్చు అన్న కాన్సెప్ట్ తో వెళ్లారన్న పాయింట్ తెరపైకి వస్తోంది. కాళేశ్వరం లేకపోతే ధాన్యం ఉత్పత్తి పెరిగేది కాదని చెప్పుకున్న గులాబీ లీడర్లు ఇప్పుడు రికార్డు స్థాయి ధాన్యం ఉత్పత్తికి జవాబేమిస్తారన్న ప్రశ్నలైతే వస్తున్నాయి.కాళేశ్వరం కలరింగ్ తో 13 జిల్లాలు, 31 నియోజకవర్గాలు, 121 మండలాలు 1698 గ్రామాలకు లబ్ధి అంటూ ఆహా ఓహో అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో మూడు ఆనకట్టలు, 22 లిఫ్టులు, 21 భారీ పంప్ హౌస్‌లు, సొరంగ మార్గాలు వీటన్నింటిని 36 నెలల టైంలోనే పూర్తి చేశామని బీఆర్ఎస్ అప్పట్లో క్లెయిమ్ చేసుకుంది. హడావుడిగా పనులు చేసిన శ్రద్ధ?, పంటలకు నీళ్లివ్వడంలో మాత్రం లేకుండా పోయిందన్న విమర్శలు ప్రాజెక్టు కుంగడంతో మరింత పెరిగాయి. 28 ప్యాకేజీలు, 7 మెగా లింకులతో నిర్మించిన కాళేశ్వరానికి లక్ష కోట్లు ఖర్చయింది. పైగా అధిక వడ్డీలకు రుణాలు తెచ్చి కట్టారు. ఇంత చేస్తే కాళేశ్వరం చుక్క నీరు లేకపోయినా వరి ధాన్యం ఎలా పండిందన్నదే అసలు పాయింట్.నా చేను దాకా నీరు రావాలనేది ప్రతి రైతు ఆకాంక్ష. రైతుల ఉద్వేగాలకు గాలం వేసి కాళేశ్వరం కట్టడంలో సక్సెస్ అయిన కేసీఆర్.. అదే మేడిగడ్డ కుంగడం ఓటమికి కారణమైంది. కాళేశ్వరం ప్రపంచంలోనే భారీ ఎత్తిపోతల పథకం. ఇంజనీరింగ్? మార్వెల్. కేసీఆర్ ?అపర భగీరథుడు, ఆయనే కాళేశ్వరం చీఫ్? ఇంజనీర్, కాళేశ్వరం మోటార్లు బాహుబలి మోటార్లు అని అంతా ఆహా ఓహో అన్నారు. కానీ ఏమైంది? మేడిగడ్డ కుంగింది. అన్నారం, సుందిళ్లలో బుంగలు పడ్డాయి. గతంలో వరదలకు బాహుబలి మోటార్లు మునిగిపోయాయి. దీంతో కాళేశ్వరం ప్రాజెక్ట్ అంతా ఓ స్క్రాప్ మాదిరిగా తయారైందన్న విమర్శలు మరింత పెరుగుతున్నాయి.ప్రాణహిత తుమ్మిడిహెట్టిని కాదని కాళేశ్వరం కట్టారు. ఇది సుస్థిర ప్రాజెక్ట్? అసలే కాదు అని చాలా మంది మొత్తుకున్నారు. కానీ కేసీఆర్ ఎవ్వరి మాట కూడా లెక్కచేయలేదు. అద్భుతాలు సృష్టిస్తానన్నారు. కాళేశ్వరం కట్టారు. వరి దిగుబడి పెరగడానికి కారణం అదే అన్నారు. కానీ ఇప్పుడు కాళేశ్వరం పూర్తిగా చేతులెత్తేసినా సరే మన రైతులు అద్భుతాలు సృష్టించారు. కడెం ప్రాజెక్టు వరద గేట్ల సామర్థ్యం రెండున్నర, మూడు లక్షల క్యూసెక్కులే కానీ.. ఆరున్నర లక్షల క్యూసెక్కుల దాకా వరదను తట్టుకొని నిలబడింది. అదే మేడిగడ్డ చేతులెత్తేసి కుంగిపోయింది. ఇదే ప్రాజెక్టు తుమ్మిడిహెట్టి వద్ద నిర్మించి ఉంటే ఇంత విధ్వంసం ఉండేది కాదన్న వాదనను ఎంతో మంది వినిపించారు. రెండు మూడు దశలు దాటి ఎత్తిపోతలు ఎంతమాత్రం అనువైనవి కావు. అయినా నమ్మించారు. కానీ ఏం జరిగింది. ఇప్పుడు మేడిగడ్డలో నీళ్లు లేవు. అన్నారం సుందిళ్లలోనూ లేవు. అయినా పంటలు ఇంకా రికార్డు స్థాయిలో పండాయని గుర్తు చేస్తున్నారు హస్తం నేతలు.కేసీఆర్ హయాంలో పదే పదే కాళేశ్వరం ద్వారా కోటి ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యమని చెప్పుకునే వారు. నిజానికి అన్ని ఎకరాలకు ఆ స్థాయిలో నీటిని ఎత్తిపోసి ఇవ్వాలంటే కరెంట్ బిల్లులకే రాష్ట్ర ఖజానా ఖాళీ అవుతుందని కేసీఆర్ సహా అందరికీ తెలుసు. సో కాళేశ్వరంతోనే ధాన్యం దిగుబడులు అంటూ పైపైన చెబుతూ మభ్యపెట్టారా అన్న విమర్శల్ని కాంగ్రెస్ నేతలు వినిపిస్తున్నారు. ప్రస్తుతం కాళేశ్వరం నడిస్తే నష్టం, నడవకపోయినా నష్టమే. ఎందుకంటే నడిస్తే కరెంట్ బిల్లుల రూపంలో నష్టం, నడవకపోతే భారీ వడ్డీలకు తెచ్చిన అప్పులకు మిత్తీలు కట్టడం భారం. ఇదో లాజిక్ లెస్ ప్రాజెక్టుగా మారిపోయింది. ఈ ఎత్తిపోతలు లేకుండానే రైతులు వరి ధాన్యం అందులోనూ సన్నాలు రికార్డు స్థాయిలో పండించిన విషయాలను ప్రస్తావిస్తున్నారు.కాళేశ్వరం కింద నీళ్లు ఉన్నాయి కాబట్టి వరి వేయండి, ధాన్యాన్ని ఇంటర్నేషనల్ మార్కెట్?లో అమ్ముతాం అని గత ప్రభుత్వ హయాంలో హామీలు ఇచ్చారు. కానీ వాస్తవంలో అలా జరగలేదు. ఇప్పుడు రేవంత్ సర్కార్ హయాంలో మాత్రం రైతులకు ఏవేవో ఆశలు కల్పించకుండా వాటిని ప్రభుత్వ వసతి గృహాల్లో పిల్లలకు, రేషన్ షాపులు, గురుకులాలు, హాస్టళ్లలో పంపిణీ చేస్తామని చెప్పడం ద్వారా రైతుల్లో నమ్మకాన్ని కల్పించారు. అందుకే కష్టనష్టాలు ఉన్నా సన్నాలు సాగు చేశారు రైతులు. అందుకు తగ్గ ప్రతిఫలం అందుకుంటున్నారు. సో కాళేశ్వరం సంగతి వట్టి మాటే అని పదే పదే తేలుతున్నా.. ఇప్పుడు మరోసారి అందరికీ అర్థమయ్యేలా ఆ ప్రాజెక్టు వినియోగంలో లేకపోయినా రికార్డు స్థాయిలో ధాన్యం దిగుబడులు రావడం కీలకంగా మారింది.

# ఇందిరా మహిళ శక్తీ విజయోత్సవ సభకు కాంగ్రెస్ నాయకులు



హన్మకొండ, నవంబర్ 19 (తీన్మార్ న్యూస్): హన్మకొండ జిల్లాకు మంగళవారం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి విచ్చేస్తున్న సందర్భంగా పరకాల శాసనసభ్యులు మన ప్రియతమ నాయకులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశానుసారం హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ గ్రౌండ్ లో జరిగే ఇందిరా మహిళా శక్తి భారీ బహిరంగ సభకు 2వ వార్డు నాయకులు తరలి వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి, బొచ్చు మోహన్, బొచ్చు రవి, బొచ్చు జితేందర్, ఒంటేరు వరుణ్, బొచ్చు జెమిని, బొచ్చు రవికుమార్, బొచ్చు అనిల్, జూపాక కిషన్, బొచ్చు నాగరాజు, కొలేపాక సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు పోగొట్టుకున్న సెల్ ఫోన్లు అందజేత




## సిఈఐఆర్ పోర్టల్ ద్వారా రికవరీ

అమరచింత, నవంబర్ 19 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా అమరచింత మండల కేంద్రంలో వివిధ కారణాల చేత 103 మొబైల్ ఫోన్లు పోగొట్టుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా అప్లికేషన్ చేయగా 51 మొబైల్స్ ట్రాక్ చేసి బాధితులకు మంగళవారం రోజు అమరచింత ఎస్సై సురేష్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా తమ మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న ఎడల వెంటనే సి ఈ ఐ ఆర్ పోర్టల్ లో అప్లికేషన్ చేసుకోవాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో పోలీస్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గులాబీ సుప్రం పై కొనసాగుతున్న చర్చలు



హైదరాబాద్: సమీప భవిష్యత్తులో తాను కార్యకర్తల కోరిక మేరకు తెలంగాణలో పాదయాత్ర చేపడతానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించడం ఇప్పుడు ఆ పార్టీలో సంచలనంగా మారింది. ఒంటరిగా ఈ యాత్ర చేస్తారా.. అలా చేస్తే పార్టీ సుప్రీం తనేనా.. కేటీఆర్ పాదయాత్ర చేస్తే పార్టీలో ఏం జరగనుంది. కేసీఆర్ కూడా ఇదే కోరుకుంటున్నారా.పార్టీ పెట్టిన నాటి నుండి గులాబీ పార్టీలో సుప్రీం కేసీఆర్ మాత్రమే. కేటీఆర్ తాను పాదయాత్ర చేయనున్నట్లు ప్రకటించడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఈ నిర్ణయం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు కేసీఆర్ నిర్ణయమా.. లేక కేటీఆర్ స్వంత నిర్ణయమా అన్న చర్చ సాగుతోంది. డిసెంబర్ లో జరిగిన ఎన్నికల్లో పార్టీ ఓటమి తర్వాత కేసీఆర్ రాజకీయంగా అంతగా చురుకుగా లేకపోవడం, అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు ఒక్క రోజే హజరు కావడం , రైతు సమస్యలపై ఓ ఆందోళన కార్యక్రమంలో పాల్గొనడం మినహా ప్రస్తుతం ఆయన రాజకీయ మౌనం వహిస్తున్నారు.ఈ తరుణంలో పార్టీలో వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పార్టీలో సీనియర్ నేత హరీశ్ రావులే అన్నీ తామై పార్టీ కార్యక్రమాలు చక్కబెడుతున్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీల విమర్శలకు వారే దీటుగా స్పందిస్తున్నారు. కేసీఆర్ మౌనంగా ఏం కూర్చోలేదని, రానున్న రోజుల్లో చురుకైన పాత్ర పోషించేందుకు రాజకీయ వ్యూహ రచనలో ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అయితే తాను ఎలా తిరిగి ప్రజల్లోకి వస్తారు. ఏ అంశాలపై ఆయన స్పందిచనున్నారు అన్న చర్చ సాగుతున్న తరుణంలో కేటీఆర్ చేసిన పాదయాత్ర వ్యాఖ్యలపై ఇప్పుడు సర్వత్రా ఆసక్తి నెలకొంది.పార్టీలో ఇప్పటికే కేసీఆర్ వారసుడిగా కేటీఆర్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అయితే గతంలో సీఎంగా, పార్టీ అధ్యక్షుడిగా కేసీఆర్ పాత్ర ఎక్కువ ఉండేది. అధికారం కోల్పోయాక కేసీఆర్ మౌనంగాను, కేటీఆర్ చురుకుగాను వ్యవరిస్తున్న సమయంలో కేసీఆర్ ఇక రాజకీయాల నుండి విశ్రమించి పూర్తి బాధ్యతలు కేటీఆర్ కు అప్పగించునున్నారా ?. అందుకు పాదయాత్ర ద్వారా వేదిక సిద్ధం చేస్తున్నారా ? అన్నప్రశ్నలు రాజకీయవర్గాల్లో తలెత్తుతున్నాయి. ఇంతకు ముందు పార్టీలో కేసీఆర్ తర్వాత కేటీఆర్, హరీశ్ రావ్, కవితలదే పూర్తి హవా నడిచేది. అయితే రెండో దఫా అధికారంలోకి వచ్చాక హరీశ్ రావుకు ఏడాది పాటు మంత్రి పదవి ఇవ్వకుండా పక్కన పెట్టడం, అదే తరుణంలో కేటీఆర్ కు మంత్రి పదవి ఇవ్వకున్నా పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ గా బాధ్యతలు అప్పజెప్పడం ద్వారా కేటీఆర్ తదుపరి రాజకీయ వారసుడు అన్న స్పష్టత ఇచ్చారు కేసీఆర్. ఆ తర్వాత హరీశ్ రావుతో పాటు కేటీఆర్ కు ఒకే సారి మంత్రులుగా అవకాశం ఇచ్చారు.అయితే అప్పటి నుండి పార్టీ వర్కింగ్ ప్రసిడెండ్ గా కేటీఆర్ పని చేస్తూ పార్టీలో కేసీఆర్ తర్వాత నెంబర్ టూ పొజిషన్ తనదే అని చెప్పకనే చెప్పారు. మరో వైపు హరీశ్ రావు సైతం మంత్రిగాను, పార్టీ సీనియర్ గా ప్రజల్లోను అటు పార్టీ కార్యకర్తలు, నేతలతో చురుకుగా పని చేస్తూ తన ఇమేజ్ ను కాపాడుకుంటూనే వచ్చారు. పార్టీలో ఇంకా తాను ట్రబుల్ షూటర్ గానే పని చేస్తూ కేసీఆర్ ఇచ్చిన టాస్క్ ఏదైనా చక్కబట్టె పనిలో ఉన్నారు. ఇక కవిత విషయానికి వస్తే లిక్కర్ కేసులో తన పేరు వచ్చినప్పటి నుండి కొంత బ్యాక్ స్టెప్ వేస్తున్నారు. లిక్కర్ కేసులో జైలు నుండి విడుదల అయిన తర్వాత జరిగిన ర్యాలీ, ఆ ర్యాలీలో తన కమ్ బ్యాక్ మరింత గట్టిగానే ఉంటుందని ప్రకటించారు. అయినా కొద్ది రోజులుగా కేసీఆర్ తోపాటే కవిత కూడా రాజకీయ మౌనం పాటిస్తున్నారు .సహజంగా పాదయాత్రలు ఎన్కకలకు ఏడాది ఉండగా ఆయా పార్టీ అధినేతలు చేయడం రివాజు. తెలుగు రాష్ట్రాల్లో ఇలా వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి, చంద్రబాబు నాయుడు, వై.ఎస్ జగన్ ఇలా పాదయాత్రలు చేసి అధికారంలోకి వచ్చిన వారే. అయితే వచ్చే సార్వత్రిక ఎన్నికల బాధ్యతలు కేసీఆర్ కేటీఆర్ కు అప్పగిస్తారా అన్న చర్చ కేటీఆర్ వ్యాఖ్యల తర్వాత పార్టీలో నడుస్తోంది. అదే జరిగితే పార్టీ అధ్యక్షుడిగా కేసీఆర్ ఏం చేయనున్నారు అన్నిద ఓ ప్రశ్న. తదుపరి.. సీనియర్ గా పార్టీలో అన్ని సమయాల్లో ఉన్న హరీశ్ రావు కు ఎలాంటి బాధ్యతలు అప్పగిస్తారు అన్న చర్చ సాగుతోంది. గత ఎన్నికల్లోనే హరీశ్ రావు సరిగా పార్టీ వినియోగించుకోలేదన్న విమర్శలు ఉన్నాయి. అర్బన్ ప్రాంతాల్లో కేటీఆర్ ను, రూరల్ ప్రాంతాల్లో హరీశ్ రావును తిప్పి ఉంటే గత ఎన్నికల్లో ఇలాంటి ఫలితాలు వచ్చి ఉండేవి కాదన్న విమర్శలు ఉన్నాయి. ఈ క్రమంలో హరీశ్ రావు పాత్ర రానున్న రోజుల్లో ఎలా ఉండనుందన్న చర్చ సాగుతోంది. కేటీఆర్ ఒక్కరే పాదయాత్ర చేస్తారా.. లేక హరీశ్ రావు కూడా పాదయాత్రలో పాల్గొంటారా.. ఇద్దరూ కలిసి చేస్తారా.. లేక వేర్వేరుగా చేస్తారా... అన్న సందేహాలు పార్టీ నేతల్లో ఉన్నాయి.ఇదే తరుణంలో పార్టీలో కీలకంగా ఉన్న కవిత ఏం చేయనున్నారు. పార్టీలో ఏం బాధ్యతలు అప్పగిస్తారు. లిక్కర్ కేసు నేపథ్యంలో ఆమె రాజకీయ అడుగులు ఎలా ఉండనున్నాయి. అయితే కేటీఆర్ పాదయాత్ర అనేది పార్టీని బలోపేతం చేస్తుందా. లేక వర్గాలుగా మార్చి బలహీనం చేస్తుందా అన్న సందేహాలు లేకపోలేదు. అయితే వీటన్నింటిపైన కేసీఆర్ ఏం మాట్లడనున్నారా అన్నది కూడా ఉత్కంఠకు దారి తీస్తుంది. ఇది కేసీఆర్ సూచనతో కేటీఆర్ ఈ వ్యాఖ్యలు చేశారా.. లేక తాను స్వంతంగానే పాదయాత్ర ప్రకటన చేశారా అన్నదానిపైన కూడా స్పష్టత రావాల్సి ఉంది. అయితే వీటన్నింటికి ఎన్నికల ముందు మాత్రమే సమాధానాలు దొరకనున్నాయి. కేటీఆర్ వ్యాఖ్యలపై పార్టీలో కీలక నేతలు హరీశ్ రావు, కవితల స్పందన ఏంటో కూడా వేచి చూడాల్సి ఉంది. కేటీఆర్ ప్రకటనను వారు ఖండిస్తారా.. సమర్థిస్తారా.. లేక అవకాశం కోసం వేచి చూస్తారా అన్నది కూడా చూడాలి.రాజకీయాల్లో చాలా సమస్యలకు చిక్కు ముడి విప్పేది కాలమే. సమయం వస్తే తప్ప ఎవరూ బయటపడరు. అలాగే అటు హరీశ్ రావు, కవితలు పార్టీలో సీనియర్లు కావడంతో వారి స్పందన అంత ఈజీగా బయపట్టే టైపు కాదు. కాబట్టి ఈ పాదయాత్ర పార్టీని ఏ తీరం చేర్చుతుందో, మిగతా నేతల స్పందన ఏంటో తెలియాలంటే కొద్ది కాలం వేచి చూడక తప్పదు.


# రాయపర్తి ఎస్బీఐ బ్యాంక్‌లో భారీ చోరీ..




వరంగల్ : వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో సోమవారం రాత్రి భారీ చోరీ జరిగినట్లు తెలిసింది. లాకర్‌లో భద్రపరిచిన బంగారాన్ని దుండగులు ఎత్తుకెళ్లినట్లు తెలిసింది. గ్యాస్ కట్టర్‌తో కిటికీని కట్ చేసి బ్యాంక్ లోపలికి ప్రవేశించిన దొంగలు దాదాపు రూ.10 కోట్ల విలువచేసే బంగారాన్ని అపహరించినట్లు తెలిసింది. అధికారుల ఫిర్యాదుతో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. డాగ్ స్క్వాడ్, క్లూస్ టీమ్ రంగంలోకి దింపి విచారణలో వేగం పెంచారు.

# రాష్ట్రవ్యాప్తంగా పేరుకుపోయిన వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చెయ్యాలి

## –తెలంగాణ రైతు సంఘనీ జిల్లా ప్రధాన కార్యదర్శి గర్వందుల రమేష్



జగిత్యాల : జగిత్యాల జిల్లా సారంగపూర్ మండలం రేచపల్లి గ్రామంలో కొనుగోలు కేంద్రాన్ని సోమవారం జిల్లా రైతు సంఘము నాయకులు గర్వందుల రమేష్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో సుమారు 65 లక్షల ఎకరాలకు వరి పంటను సాగు చేసే రైతాంగం వున్నారు ఈ ఖరీఫ్ సీజన్ లో వేసిన పంట చేతికొచ్చి రైతులు ఎన్నో ఆశలతో కొనుగోలు కేంద్రాల్లో ఉంచారు కానీ ప్రభుత్వం నిర్లక్ష్యం వలన నెలల తరబడి కొనుగోలు కోసం ఎదిరి చూస్తున్న నేటికీ రైతులకు నిరాశే ఎదురవుతుందని అన్నారు.ప్రభుత్వం పేరుకు మాత్రమే కోనుగోలు కేంద్రాలు ప్రారంభించిందని తెలిపారు. తేమ,తాలు,తూకంలో మోసలు ఇవి చాలదనట్టుగా తరుగు,గోనె సంచి పేరుతో క్వింటల్ ధాన్యానికి 3కిలోల కటింగ్ విదిస్తుందన్నారు. ఈ లెక్కన తెలంగాణ లో కొన్ని లక్షల క్వింటల్ల పండించే రైతుల శ్రమను అప్పనంగా దోసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.మొన్నటికి మొన్న స్వయంగా జిల్లా కలెక్టర్ గారే చెప్పారని రైతులు పండించిన వరి ధాన్యం కొనుగోళ్ళలో ఎలాంటి అవకతవకలు జరిగితే చూస్తూ సహించమని కఠిన చర్యలు తీసుకుంటామనీ తెలిపారు. అయినా ప్రభుత్వంలో ఎలాంటి చలనం రాలేదని కోనుగోలు కేంద్రాలు దోపిడీ దళారుల కేంద్రంగా మారిందని విమర్శించారు.సవాలక్ష కారణాలతో రైతులా ఉసురుతీస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం సన్న రకం వరి ధాన్యనికి క్వింటలుకు రు:500 బోనస్ ఇస్తాము అనీ ఇచ్చిన హామీనీ నిలబెట్టుకోవాలని, పూర్తిగా రైతు రుణమాఫీ చేసి రైతు భరోసా ఇచ్చి రైతులను ఆదుకోవాలని కోరారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘము జిల్లా అధ్యక్షులు మల్యాల సురేష్ మాట్లాడుతూ రైతులు వ్యవసాయం సాగు కోసం తెచ్చిన అప్పుల్లో కూరుకుపోయి ఆత్మహత్యలకు పాల్బడుతుంటే మరో వైపు అప్పులు ఇచ్చిన వారు ఇదే ఆసరా చేసుకొని అక్రమ వ్యాపారనీకి తెరలేపుతున్నారని అన్నారు.కేవలం క్వింటాలుకు రు:1700 నుండి మద్దతు ధర లోపే రైతుల వద్ద దోచుకుంటున్నారు రైతులు అరుగాలం కస్టపడి పనిచేసి పంటలు పండిస్తే చేతికొచ్చిన వరి పంటను ప్రభుత్వం చిన్న చిన్న కారణలతో నెలల తరబడి పంటను కొనుగోలు చేయకుండా ఆలస్యం చేస్తున్న కారణంగా అకాల వర్షలు పడి రైతులు నిండా మునుగుతున్నారని అన్నారు.ఈ క్రమంలో రైతు ఆత్మహత్యలు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు ఇకనైనా కల్లాల్లో సిద్ధంగా ఉన్న పంటను తక్షణమే కొనుగోలు చేయాలనీఅన్నీ రకరకాల దొడ్డు వడ్లకు రు :500 బోనస్ ఇవ్వాలని ప్రభుత్వన్నీ డిమాండ్ చేశారు.

# రైతులు మద్దతు ధర పొందాలి: ముత్యాల బలరాంరెడ్డి




ధర్మారం: రైతులు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నంది మేడారం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులు తమ వరి ధాన్యాన్ని విక్రయించి, ప్రభుత్వం సన్న రకం ధాన్యం కొనుగోలుపై రూ.500 బోనస్ పొందవచ్చునని, అలాగే మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు. మండలంలోని నంది మేడారం గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ ముత్యాల బలరాంరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రూప్లా నాయక్ తో కలిసి టెంకాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు రాజమౌళి, డైరెక్టర్లు, ప్రజా ప్రతినిధులు రైతులు అధికారులు కొనుగోలు కేంద్రం నిర్వాహకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బోర్డర్-గవాస్కర్ సిరీస్‌కు పుజారా.. కాకపోతే?

భారత్, ఆస్ట్రేలియా మధ్య జరగనున్న బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ 2024-25 ప్రారంభానికి కేవలం 2 రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయి. ఈ సిరీస్‌లో భారత్, ఆస్ట్రేలియా మధ్య గట్టి పోటీని అభిమానులు చూడనున్నారు.

భారత జట్టు చివరిసారిగా 2020-21లో ఆస్ట్రేలియాలో పర్యటించినప్పుడు 2-1తో సిరీస్‌ను గెలుచుకున్నారు. అయితే, ఈసారి కూడా అదే ప్రదర్శనను పునరావృతం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఆస్ట్రేలియాలో భారతదేశం చివరి బోర్డర్-గవాస్కర్ సిరీస్ విజయంలో రైట్ హ్యాండ్ టెస్ట్ స్పెషలిస్ట్ బ్యాట్స్‌మెన్ చెతేశ్వర్ పుజారా ముఖ్యమైన పాత్ర పోషించాడు. అయితే భారత జట్టు ఈసారి మైదానంలో అతని సేవలను కోల్పోతుంది.

అయితే, పుజారా అభిమానులకు శుభవార్త. అతను ఆస్ట్రేలియాకు వెళ్లబోతున్నాడు. కొన్ని మీడియా నివేదికల ప్రకారం, ఈ రైట్ హ్యాండ్ బ్యాట్స్‌మన్ రాబోయే సిరీస్‌లో వ్యాఖ్యాతగా కొత్త పాత్రలో టోర్నమెంట్‌కు తిరిగి రాబోతున్నాడు. ఆస్ట్రేలియాతో జరిగిన టెస్ట్ సిరీస్ విజయంలో భారత టెస్ట్ జట్టులో బ్యాటింగ్ యూనిట్‌లో చెతేశ్వర్ పుజారా ముఖ్యమైన పాత్ర పోషించాడు. 2018-19లో ఆస్ట్రేలియాలో జరిగిన సిరీస్‌లో పుజారా అద్భుత ప్రదర్శన కనబరిచాడు. అక్కడ అతను 7 ఇన్నింగ్స్‌లలో 74.42 సగటుతో 521 పరుగులు చేశాడు. ఇందులో 3 సెంచరీలు, 1 హాఫ్ సెంచరీ ఉన్నాయి. ఈ అద్భుత ప్రదర్శనకు అతను ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డును అందుకున్నాడు. అతని ప్రదర్శన కారణంగా ఆస్ట్రేలియా గడ్డపై భారత్ తొలి సిరీస్ విజయం సాధించింది. మొత్తంమీద ఆస్ట్రేలియా గడ్డపై 36 ఏళ్ల పుజారా 11



మ్యాచ్‌ల్లో 47.28 సగటుతో 993 పరుగులు చేశాడు. ఇందులో 3 సెంచరీలు, 5 అర్ధసెంచరీలు ఉన్నాయి.

ఇకపోతే, 1991-92 తర్వాత తొలిసారిగా భారత్, ఆస్ట్రేలియా 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో తలపడనున్నాయి. పెర్త్‌లో మొదటి మ్యాచ్ తర్వాత, రెండవ మ్యాచ్ అడిలైడ్ ఓవల్‌లో పింక్ బాల్ తో ఆడనుంది. మూడు, నాలుగో టెస్టులు బ్రిస్బేన్, మెల్‌బోర్న్‌లలో జరగనున్నాయి. ఇక ఈ సిరీస్ చివరి మ్యాచ్ జనవరి 3 నుండి 7 వరకు సిడ్నీలో జరుగుతుంది.

బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ 2024-25 పూర్తి షెడ్యూల్ ఇలా..

- మొదటి టెస్ట్: నవంబర్ 22 నుండి 26 వరకు %-% పెర్త్
- రెండవ టెస్ట్ : డిసెంబర్ 6 నుండి 10 వరకు %-% అడిలైడ్
- మూడో టెస్ట్: డిసెంబర్ 14 నుండి 18 వరకు %-% బ్రిస్బేన్
- నాల్గవ టెస్ట్: 26 నుండి 30 డిసెంబర్ %-% మెల్బోర్న్
- ఐదవ టెస్ట్: జనవరి 3 నుండి 7 వరకు %-% సిడ్నీ.

# టీమ్ఇండియా మెరుగైన ప్రదర్శన చేయాలంటే గంభీర్ ప్రశాంతంగా ఉండాలి: హర్భజన్

నవంబర్ 22 నుంచి ప్రారంభం కానున్న బోర్డర్-గావస్కర్ ట్రోఫీటీమ్ఇండియా ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ కు కీలకం కానుంది. ఎందుకంటే అతని మార్గనిర్దేకత్వంలోనే స్వదేశంలో జరిగిన మూడు టెస్టుల సిరీస్‌లో కివీస్ చేతిలో భారత జట్టు వైట్‌వాష్‌కు గురైంది. దీంతో టీమ్ఇండియా ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ అవకాశాలు సంక్లిష్టం అయ్యాయి. ఆసీస్‌తో సిరీస్‌ను 4-0తో కైవసం చేసుకుంటే భారత జట్టు నేరుగా డబ్ల్యూటీసీ ఫైనల్‌కు చేరుతుంది. దీంతో ఆస్ట్రేలియా పర్యటనలో టీమ్ఇండియా తిరిగి విజయపథంలో నడవాలని గంభీర్ కోరుకుంటున్నాడు. ఇందుకోసం వ్యూహాలను సిద్ధం చేస్తున్నాడు. ఈ నేపథ్యంలో గంభీర్‌కు భారత మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ కీలక సూచన చేశాడు. కంగారూల గడ్డపై టీమ్ఇండియా మెరుగైన ప్రదర్శన చేయాలంటే గౌతీ ప్రశాంతంగా ఉండాలన్నాడు.

"పెద్ద జట్లకు కోచ్‌గా ఉండటం చాలా కష్టంతో కూడుకున్నది. ప్రతిఒక్కరూ కుదురుకోవడానికి కాస్త సమయం తీసుకుంటారు. ఫలితాలు బాగా ఉంటే 'చూడండి. గౌతమ్ టీమ్‌ని గెలిపిస్తున్నాడు' అని అందరూ చెప్పేవారు. ఆస్ట్రేలియాతో సిరీస్ ముఖ్యమైనది, చాలా అంశాలు పరీక్షగా నిలుస్తాయి. గౌతమ్ గంభీర్ కోపం, సహనాన్ని ఈ సిరీస్ పరీక్షిస్తుంది. అతను తన కోపాన్ని నియంత్రించుకోలేడు.



ఇలా చేస్తే పెద్ద ఆటగాళ్లు విసుగు చెందుతారు. ఈ టెస్టులో (కోపాన్ని నియంత్రించుకోవడం) గంభీర్ తప్పనిసరిగా పాస్ కావాలి. అతనికి ఈ పర్యటన చాలా కీలకం. ప్రతిఒక్కరికీ ఒక్కో అభిప్రాయం ఉంటుంది. ఇప్పుడు అందరి దృష్టి అతనిపైనే ఉంది. ఈ సిరీస్‌లో గనుక భారత్ మెరుగ్గా ఆడకపోతే విమర్శకులకు గంభీర్ లక్ష్యంగా మారతాడు. గంభీర్ ప్రశాంతంగా ఉండాలని, జట్టు బాగా ఆడాలని నేను కోరుకుంటున్నాను" అని భజ్జీ పేర్కొన్నాడు. సిరీస్‌లో తొలి టెస్టు పెర్త్ వేదికగా జరగనుంది.

# ఐపీఎల్ మెగా వేలం.. ఢిల్లీ ఫ్రాంచైజీని వీడటంపై స్పందించిన రిషభ్ పంత్

ఐపీఎల్ మెగా వేలాన్ని నవంబర్ 24, 25వ తేదీల్లో జెడ్డా (సౌదీ అరేబియా)లో నిర్వహించనున్నారు. నవంబర్ 24న భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 3 గంటల నుంచి వేలం ప్రక్రియ ప్రారంభం కానుంది.

ఈ మెగా వేలంలో అందరి దృష్టి రిషభ్ పంత్ పైనే ఉంది. అత్యధిక ధర అతడికే దక్కుతుందని ఊహాగానాలు వస్తున్నాయి. పంజాబ్, సీఎస్కే, ఆర్సీబీ జట్లు అతడిని తీసుకోవడానికి భారీ మొత్తం వెచ్చించేందుకు సిద్ధంగా ఉన్నాయని తెలుస్తోంది. దిల్లీ కెప్టెన్‌గా బాధ్యతలు నిర్వర్తించిన పంత్‌ను ఆ జట్టు రిటైన్ చేసుకోలేదు.

ఈనేపథ్యంలో భారత మాజీ క్రికెటర్ సునీల్ గావస్కర్ పంత్‌ను దిల్లీ రిటైన్ చేసుకోకపోవడానికి గల కారణాలను స్టార్‌స్పోర్ట్స్ నిర్వహించిన కార్యక్రమంలో విశ్లేషించాడు. రిటెన్షన్ ఫీజులో విషయంలో పంత్ ఫ్రాంఛైజీతో విభేదించి ఉండొచ్చని గావస్కర్ పేర్కొన్నారు. దీనిపై రిషభ్ పంత్ సోషల్ మీడియా వేదికగా స్పందించాడు. దిల్లీ ఫ్రాంఛైజీని వీడటానికి డబ్బుతో సంబంధం లేదని పేర్కొన్నాడు. 'నా రిటెన్షన్ అంశం డబ్బుతో ముడిపడి లేదని నేను కచ్చితంగా చెప్పగలను' అని గావస్కర్ మాట్లాడిన వీడియోకు పంత్ ఎక్స్ (ట్విటర్) వేదికగా స్పందించాడు.

పంత్‌ను తిరిగి దక్కించుకుంటుంది

అయితే, పంత్‌ను తిరిగి దక్కించుకోవడానికి దిల్లీ ప్రయత్నిస్తుందని



సునీల్ గావస్కర్ పేర్కొన్నాడు. "దిల్లీ కచ్చితంగా రిషభ్ పంత్‌ను జట్టులోకి (మెగా వేలంలో) తీసుకురావాలని కోరుకుంటుంది. కొన్నిసార్లు ఒక ఆటగాడిని రిటైన్ చేయాలనుకున్నప్పుడు ఆశించిన ఫీజుల గురించి ప్లేయర్, ఫ్రాంఛైజీల మధ్య చర్చ జరుగుతుంది. రిటైన్ అయిన కొంతమంది ఆటగాళ్లకు ఫ్రాంఛైజీలు మొదటి రిటెన్షన్ రుసుము కంటే ఎక్కువ చెల్లించారు. నాకు తెలిసి పంత్‌ను దిల్లీ తిరిగి దక్కించుకుంటుంది. ఎందుకంటే వారికి కెప్టెన్ కావాలి. పంత్ తమ జట్టులో లేకుంటే వారు కొత్త కెప్టెన్ కోసం అన్వేషించాలి" అని సునీల్ గావస్కర్ వివరించాడు.

# బోర్డర్-గావస్కర్ ట్రోఫీ: ఎలా మొదలైంది, ఈ పేరెలా వచ్చిందంటే?

క్రికెట్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న బోర్డర్-గావస్కర్ ట్రోఫీ 2024-25 సిరీస్ ప్రారంభానికి మరికొన్ని రోజులే మిగిలి ఉంది.

నవంబర్ 22 నుంచి పెర్త్ వేదికగా జరిగే తొలి టెస్టుతో సిరీస్ మొదలుకానుంది. భారత్, ఆసీస్ మధ్య ఎన్ని సిరీస్‌లు జరిగినా బోర్డర్-గావస్కర్ ట్రోఫీ ప్రత్యేకతే వేరు. మిగతా సిరీస్‌ల్లో ఫలితం ఎలా ఉన్నా ఈ సిరీస్‌లో గెలవడాన్ని మాత్రం ఇరు జట్లు ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటాయి. ఆద్యంతం నువ్వా-నేనా అన్నట్లుగా సాగే సిరీస్ యాషెస్ సిరీస్‌ను తలపిస్తుంది. రెండు మేటి జట్ల మధ్య జరిగే ఈ సిరీస్ ఎప్పుడు ప్రారంభమైంది?, ఆ పేరెలా వచ్చింది?, ఏ జట్టు ఎన్నిసార్లు గెలిచింది? అనే విషయాలను తెలుసుకుందాం.

ఆ ఆలోచనతో మొదలైంది

బోర్డర్-గావస్కర్ ట్రోఫీ 1996లో ప్రారంభమైంది. ఆ ఏడాది ఏకైక టెస్టు మ్యాచ్ కోసం ఆస్ట్రేలియా భారత పర్యటనకు వచ్చింది. ఈ క్రమంలోనే ఇరుజట్లకు విశేష సేవలందించిన దిగ్గజ క్రికెటర్లు సునీల్ గావస్కర్, అలెన్ బోర్డర్ గౌరవార్థం ఒక సిరీస్ నిర్వహిస్తే బాగుంటుందని ఇరుదేశాల బోర్డులు నిర్ణయించాయి. ఆలస్యం చేయకుండా ఈ సిరీస్‌కు 'బోర్డర్-గావస్కర్ ట్రోఫీ'గా నామకరణం చేశారు. తొలి సిరీస్‌ను టీమ్ఇండియా కైవసం చేసుకుంది. అలా మొదలైన ఈ సిరీస్ ఇప్పటికీ విజయవంతంగా ముందుకు సాగుతోంది. గావస్కర్, అలెన్ బోర్డర్ టెస్టుల్లో 10,000 కంటే ఎక్కువ పరుగులు చేసి తమ జట్టు విజయాల్లో కీలకపాత్ర పోషించారు.

టీమ్ఇండియాదే హవా




ఇప్పటివరకు ఈ సిరీస్‌ను 16 సార్లు నిర్వహించగా.. భారత్ 10 సార్లు విజేతగా నిలిచింది. ఆస్ట్రేలియా (%ూబర్‌త్ఝశ్రీఖ%) ఐదుసార్లు విజయం సాధించగా.. ఒకసారి (2003/04) డ్రా అయింది. చివరిగా నిర్వహించిన నాలుగు సిరీస్‌ల్లోనూ టీమ్ఇండియానే విజయ ఢంకా మోగించింది. భారత్‌లో బోర్డర్-గావస్కర్ ట్రోఫీని 9 సార్లు నిర్వహించగా.. ఆసీస్ ఒక్కసారి మాత్రమే (2004/05) విజేతగా నిలిచింది. గతంలో కంగారుల గడ్డపై తడబడిన టీమ్ఇండియా.. 2017 నుంచి ఆధిపత్యం చెలాయిస్తోంది. వరుసగా రెండుసార్లు ఆస్ట్రేలియాను వారి సొంతగడ్డపై ఓడించింది. త్వరలో ప్రారంభంకానున్న సిరీస్‌లో కంగారులను కంగుతినిపించి హ్యాట్రిక్ కొట్టాలని టీమ్ఇండియా తహతహలాడుతోంది. మొత్తం మీద బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో 56 మ్యాచ్‌లు జరగ్గా.. టీమ్ఇండియా 24, ఆస్ట్రేలియా 20 మ్యాచ్‌ల్లో విజయం సాధించాయి. 12 మ్యాచ్‌లు డ్రాగా ముగిశాయి.

# ఊరించి.. ఆఖర్లో దూరమై ! కోట్లాది గుండెలు పగిలిన రోజు..

ఇంటర్నెట్ డెస్క్: భారత్ వేదికగా జరిగిన వన్డే ప్రపంచకప్ క్రికెట్ అభిమానులను ఉర్రూతలూగించిన సంగతి తెలిసిందే.

టీమ్ఇండియా అద్భుతమైన ఆటతీరుతో వరుసగా పది మ్యాచ్‌లు గెలిచి ఫైనల్‌కు చేరింది. సెమీ ఫైనల్‌లో న్యూజిలాండ్‌ను 70 పరుగుల తేడాతో చిత్తుగా ఓడించిన రోహిత్ సేన.. టైటిల్ పోరులో తడబడింది. ఆస్ట్రేలియాతో జరిగిన ఫైనల్‌లో భారత్ ఓటమి పాలైంది. లీగ్ దశలో కంగారూలను కంగు తినిపించిన టీమ్ఇండియా ఫైనల్‌లో భారీ అంచనాలతో బరిలోకి దిగింది. కానీ, అక్కడ ఒత్తిడికి లోనై టైటిల్‌ను చేజార్చుకుంది. ఈ ఓటమితో కోట్లాదిమంది భారతీయుల గుండెలు బరువెక్కాయి. భారత క్రీడాభిమానులను తీవ్ర నిరాశకు గురిచేసిన ఈ మ్యాచ్ జరిగి సరిగ్గా నేటికి ఏడాది. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడిపోవడం టీమ్ఇండియాకు మైనస్‌గా మారింది. టాస్ గెలిచిన కంగారూలు టీమ్ఇండియాను బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. తొలుత భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 240 పరుగులకు ఆలౌటైంది. రోహిత్ శర్మ (47), విరాట్ కోహ్లి (54), కేఎల్ రాహుల్ (66) రాణించారు. అనంతరం ఈ లక్ష్యాన్ని ఆస్ట్రేలియా నాలుగు వికెట్లు కోల్పోయి 43 ఓవర్లలోనే ఛేదించింది. ట్రావిస్ హెడ్ (137) శతక్కొట్టి భారత్ మూడో ప్రపంచ కప్ ఆశలపై




నీళ్లు చల్లాడు. మార్నస్ లబుషేన్ (58) అర్ధ శతకం బాదాడు. టీమ్ఇండియా బలంపరంగా చూస్తే మరింత స్కోరు చేయాల్సింది. కానీ, శుభ్‌మన్ గిల్ (4), శ్రేయస్ అయ్యర్ (4), సూర్యకుమార్ యాదవ్ (18), రవీంద్ర జడేజా (9) నిరాశ పర్చారు. ఫైనల్‌లో ఓటమితో కెప్టెన్ రోహిత్ శర్మ, ప్రధాన కోచ్ రాహుల్ ద్రవిడ్ ప్రపంచ కప్ కల నెరవేరలేదు. అయితే, టీమ్ఇండియా 2024 టీ20 ప్రపంచకప్ సాధించడం వారికి ఉపశమనాన్ని ఇచ్చింది.

# గవాస్కర్ గారూ.. డబ్బు కోసమే నేను ఢిల్లీని వదల్లేదు: పంత్

దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ వ్యాఖ్యలపై టీమిండియా వికెట్ కీపర్ రిషభ్ పంత్ ఘాటుగా బదులిచ్చాడు. కేవలం డబ్బు కోసమే తాను ఢిల్లీ క్యాపిటల్స్‌ను విడిచిపెట్టలేదని పంత్ పేర్కొన్నాడు.

సౌదీ అరేబియాలోని జెడ్డా వేదికగా నవంబర్ 24, 25వ తేదీల్లో మెగా వేలంలో జరగనున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఐపీఎల్ రిటెన్షన్-ఆక్షన్ గురించి సునీల్ గవాస్కర్ మాట్లాడాడు. ఢిల్లీ క్యాపిటల్స్-పంత్ గురించి కీలక వ్యాఖ్యలు చేశాడు.

"ఐపీఎల్ మెగా వేలం భిన్నమైనది. అది ఎలా సాగుతుందో తెలియదు. అయితే రిషభ్ పంత్‌ను ఢిల్లీ క్యాపిటల్స్ తీసుకోవాలని భావిస్తున్నా. కొన్నిసార్లు ఓ ఆటగాడిని ఓ ఫ్రాంచైజీ ఫీజుల ఆధారంగా రిటైన్ చేసుకునే అవకాశాలు ఉంటాయి. కొంతమంది ఆటగాళ్లు మొదటి ప్రాధాన్యత రుసుము కంటే ఎక్కువ ఆశిస్తూ వేలానికి వెళ్లొచ్చు. అయితే ఢిల్లీ క్యాపిటల్స్ కచ్చితంగా పంత్‌ను తిరిగి సొంతం చేసుకుంటుందని భావిస్తున్నా" "ఎందుకంటే ఢిల్లీ క్యాపిటల్స్‌కు కెప్టెన్ కూడా కావాలి. పంత్ జట్టులో లేకపోతే, వాళ్లు సారథిని వెతుక్కోవాల్సి ఉంటుంది. కాబట్టి పంత్ కోసం ఢిల్లీ కచ్చితంగా ప్రయత్నిస్తుంది" అని సునీల్ గవాస్కర్ పేర్కొన్నాడు. దీనికి సంబంధించిన వీడియోను స్టార్ స్పోర్ట్స్ సోషల్ మీడియా అప్‌లోడ్ చేసింది. దానికి పంత్ ట్విటర్‌లో రియాక్ట్ అయ్యాడు. "నా రిటెన్షన్ గురించి తీసుకున్న నిర్ణయం కచ్చితంగా డబ్బు గురించి అయితే కాదు" అని పంత్ కామెంట్ చేశాడు.



రూ.2 కోట్ల కనీస ధరతో ఆక్షన్‌కు వస్తున్న పంత్ మెగా వేలంలో ప్రధాన ఆకర్షణగా నిలిచాడు. అతని కోసం ఫ్రాంచైజీలు రూ.కోట్లు కుమ్మరించడం ఖాయమని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. వికెట్ కీపింగ్‌తో విధ్వంసకర బ్యాటింగ్‌తో జట్టును గెలిపించే సామర్థ్యం ఉన్న రిషభ్ పంత్‌ను ఢిల్లీ క్యాపిటల్స్ వదులుకున్న విషయం తెలిసిందే. రూ.47 కోట్లు వెచ్చించి అక్షర్ పటేల్ (రూ.16.50 కోట్లు), కుల్‌దీప్ యాదవ్ (రూ.13.25 కోట్లు), ట్రిస్టన్ స్టబ్స్ (రూ.10 కోట్లు), అభిషేక్ పోరెల్ (రూ.4 కోట్లు) రిటైన్ చేసుకుంది. మిగిలిన రూ.73 కోట్లతో ఢిల్లీ 21 ప్లేయర్లను కొనుగోలు చేయాల్సి ఉంది. కాగా, 2016లో అరంగేట్రం నుంచి గత సీజన్ వరకు పంత్ ఢిల్లీ తరఫునే కొనసాగాడు.

# లైవ్ మ్యాచ్‌లో పాక్ ప్లేయర్‌కు ఊహించని షాక్..

ఆస్ట్రేలియాతో జరిగిన టీ20 సిరీస్‌లో పాకిస్థాన్ 0-3 తేడాతో ఘోర పరాజయాన్ని చవిచూసింది. హొబర్ట్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో ఆస్ట్రేలియా 7 వికెట్ల తేడాతో పాకిస్థాన్‌పై విజయం సాధించింది. ఈ ఓటమి సమయంలో, పాకిస్తాన్ తరపున అరంగేట్రం చేసిన ఆటగాడు జహందాద్ ఖాన్ విషయంలో జరిగిన ఓ విషయం వైరల్‌గా మారింది. లైవ్ మ్యాచ్‌లో బంతి కోసం పరిగెత్తుతూ జహందాద్ ప్యాంటు జారిపోయింది. అయితే, బంతిని పట్టుకోకుండా ప్యాంటు సర్దుకుంటూ కనిపించాడు.

జారిన ప్యాంటు.. నిజానికి ఆస్ట్రేలియన్ ఇన్నింగ్స్ తొలి ఓవర్ లోనే షహీన్ అఫ్రిది వేసిన బంతి ఫోర్ వెళ్లింది. ఈ క్రమంలో జహందాద్ ఖాన్ బౌండరీ లైన్ వైపు పరుగెత్తాడు. ఈ సమయంలో అతను డైవ్ చేసినా బంతి బౌండరీ లైన్ దాటింది. డైవింగ్ చేస్తుండగా జహందాద్ ప్యాంటు కిందకు జారిపోయింది. ఆ తర్వాత, అతను బంతిని పట్టుకోకుండా, తన ప్యాంటు పైకి లాగడం ప్రారంభించాడు. ప్యాంట్‌ను గట్టిగా కట్టుకోకపోవడంతో జహందాద్‌కి ఊహించని షాక్ తగిలింది.

బౌలింగ్‌తో అదరగొట్టిన జహందాద్..

ప్యాంటు పడిపోయిన సంఘటన తర్వాత, జహందాద్ బౌలింగ్ చేయడం ప్రారంభించాడు. ఈ ఆటగాడు తన మొదటి మ్యాచ్‌లో అద్భుతంగా ఆడాడు. ఈ లెఫ్ట్ ఆర్మ్ ఫాస్ట్ బౌలర్ 3 ఓవర్లలో 17 పరుగులిచ్చి ఒక వికెట్ తీశాడు. మగార్క్ వికెట్ తీశాడు. షాహీన్ అఫ్రిది, హారీస్ రవూఫ్‌లు ఘోరంగా ఓడిపోయిన మ్యాచ్‌లో జహందాద్ ఎకానమీ రేట్ ఓవర్‌కు 5.70 పరుగులే కావడం గమనార్హం.

పాకిస్థాన్‌కు ఘోర పరాజయం..

పాకిస్థాన్ జట్టు 18.1 ఓవర్లలో కేవలం 117 పరుగులకే కుప్పకూలింది. బాబర్ అజామ్ 41 పరుగులు చేయడం మినహా మరే ఇతర బ్యాట్స్‌మెన్ కూడా రాణించలేకపోయారు. ఆ తర్వాత, ఆస్ట్రేలియా కేవలం 11.2 ఓవర్లలో 61 పరుగుల అజేయ ఇన్నింగ్స్ ఆడింది. అతను 27 బంతుల్లో 5 సిక్స్‌లు, 5 ఫోర్లతో మ్యాచ్‌ను ముగించాడు. ఆస్ట్రేలియాలో జరిగిన టీ20 సిరీస్‌ను ఒంటరిగా వదిలేయడంలో పాకిస్తాన్ మరోసారి విఫలమైంది.

# ఆస్ట్రేలియాతో టెస్టు సిరీస్.. భారత జట్టుతో కలిసిన యువ పేసర్

ఉత్తర్ ప్రదేశ్ యువ ఫాస్ట్‌బౌలర్ యశ్ దయాళ్ బోర్డర్-గావస్కర్ ట్రోఫీ సిరీస్ కోసం భారత జట్టులో బ్యాకప్ ప్లేయర్‌గా చేరాడు. ఈ విషయాన్ని యశ్ తండ్రి చందర్‌పాల్ మంగళవారం జాతీయ మీడియాతో పంచుకున్నారు. అయితే, దీనిపై బీసీసీఐ నుంచి అధికారిక ప్రకటన రాలేదు. ఇటీవల సౌతాఫ్రికాతో జరిగిన నాలుగు టీ20ల సిరీస్‌కు యశ్ దయాళ్ ఎంపికయ్యాడు. కానీ, అరంగేట్రం చేసే అవకాశం దక్కలేదు. ఈ సిరీస్ జరుగుతుండగా ఆస్ట్రేలియాలో టెస్టు జట్టుతో కలవాలని పిలుపొచ్చిందని యశ్ తండ్రి పేర్కొన్నారు.

"యశ్ దయాళ్ దక్షిణాఫ్రికాలో టీ20 జట్టుతో ఉన్నప్పుడు అతను ఆస్ట్రేలియాలో టెస్టు జట్టులో చేరవలసి ఉంటుందని ఒక కాల్ వచ్చింది. అందుకే యశ్ నవంబర్ 17న అక్కడికి వెళ్లాడు. అతను బ్యాకప్ ప్లేయర్‌గా జట్టులో చేరాడు. ఈ రోజు అతని మొదటి ప్రాక్టీస్ సెషన్. అతను త్వరగా అరంగేట్రం చేసి మంచి ప్రదర్శనలు ఇచ్చి జట్టు విజయాల్లో భాగం కావాలని మేము కోరుకుంటున్నాం" అని చందర్‌పాల్ ఆశాభావం వ్యక్తం చేశారు.

26 ఏళ్ల యశ్ దయాళ్ ఇటీవల బంగ్లాదేశ్‌తో జరిగిన టెస్టు సిరీస్ జట్టులోనూ చోటు దక్కించుకోగా.. అరంగేట్రం చేసే ఛాన్స్ రాలేదు. జస్‌ప్రీత్ బుమ్రా, సిరాజ్, ఆకాశ్ దీప్, ప్రసిద్ధ్ కృష్ణ, హర్షిత్ రాణా వంటి పేసర్లు జట్టులో ఉన్నా ఐదు టెస్టుల సిరీస్ కావడంతో ముందు జాగ్రత్త చర్యగా యశ్ దయాళ్‌ను బ్యాకప్ ప్లేయర్‌గా తీసుకున్నారు. యశ్ ఇప్పటివరకు 24 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడి 28.89 యావరేజ్‌తో 76 వికెట్లు పడగొట్టాడు. నవంబర్ 22 నుంచి బోర్డర్-గావస్కర్ ట్రోఫీ సిరీస్ ప్రారంభంకానుండగా.. తొలి టెస్టు పెర్త్‌లో జరగనుంది.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**